# కర్నూలు | నంద్యాల వార్త

3 అక్టోబర్ , 2023 మంగళవారం పేజీలు 4


## గ్రామస్వరాజ్యం కోసం మహాత్మగాంధీ ఎనలేని సేవలు చేశారు..!

**- మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు,అక్టోబరు 2,ప్రభాతవార్త**
జాతిపిత మహాత్మగాంధీ గ్రామస్వరాజ్యం కోసం ఎనలేని సేవలు చేశారని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గాంధీజీ 154వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని నిజం చేసిన నాయకుడు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దేశ ప్రజలందరికి జాతిపిత మహాత్మగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్వరాజ్యం కోసం మహాత్మగాంధీజీ ఎనలేని సేవలు చేశారని వారి అడుగుజాడల్లో సిఎం జగన్ నడుస్తూ గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామ సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చారన్నారు. ఏపిలో జగనన్న అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రజల శ్రేయస్సు కోసం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్ర ప్రజల కోసం అహర్నిషలు శ్రమిస్తున్నారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల సుపరిపాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖసం తోషాలతో ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, మండల కన్వినర్ వీరేష్, ఎంపిపి తనయుడు కమ్మరచేడు వీరేష్,వైస్ ఎంపిపి భర్త శ్రీధర్,కోకన్వినర్ హనుమయ్య, నాయకులు అరికెర వెంకటేష్, మాదన్న, ఈరన్న,వీరేష్ తదితరులున్నారు.

## గాంధీజీ ఆశయాల సాధనకు.. కృషి చేద్దాం..!

**: జాతి పిత మహాత్మా గాంధీజీకి ఘన నివాళి అర్పించిన నేతలు, అధికారులు**





**కర్నూలు, అక్టోబరు 02, ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఘన నివాళి అర్పించిన, అనంతరం నగరంలోని బిర్లా గేట్ జంక్షన్ నందు కర్నూలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉప్పు సత్యాగ్రహం (దండి మార్చ్) విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ దండి మార్చి అనగా ఉప్పు సత్యా గ్రహం (సాల్ట్ సత్యాగ్రహ) అని పిలవబడే ఈ ఉద్యమం 1930లో భారతదేశంలో మహాత్మాగాంధీజీ నేతృత్వంలో ప్రారంభించబడిన అహింసాయుత నిరసన, ఈ ఉద్యమం మార్చి 12వ తేది నుండి ఏప్రిల్ 5వ తేది వరకు అంటే 24 రోజుల పాటు కొనసాగిందన్నారు. ఇది భారతదేశ స్వాతంత్ర పోరాటంలో ఒక ముఖ్యమైన సంఘటనగా తెలుపబడిందన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లడుతూ గాంధీజీ బ్రిటిషుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానుభావుల్లో గాంధీజీ అగ్రస్థానంలో ఉంటారన్నారు. అందుకే వారిని మహాత్ముడని, జాతిపిత అని గౌరవవించుకుంటున్నాం అన్నారు. సత్యము, అహింసలనే సిద్ధాంతాలను నమ్మి సత్యాగ్రహం ద్వారా ఆంగ్లేయుల నుండి భారతదేశానికి స్వాతంత్రం అందించారన్నారు. వారు చూపిన బాటలో భావితరాలు ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం ఉప్పు సత్యాగ్రహం (దండి మార్చ్) విగ్రహాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, వివిధ సంఘాల నాయకులు తదితరులు ఆవిష్కరించారు. నగర మేయర్ బివై.రామయ్య, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ వివిధ సంఘాల నాయకులు, మాంటిస్సోరి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరేందుకు.. బైరెడ్డి రంగం సిద్ధం..!?

- నారా భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపిన బైరెడ్డి
- కూతురు బైరెడ్డి శబరి బీజేపీ అధ్యక్షురాలు...
- ఎంపి బరిలో తండ్రికూతుళ్లా..?





**రాష్ట్ర మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు పూర్వమే టీడీపీలో చేరేందుకు పక్కా ప్రణాళికలు వేసుకున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అరెస్టుతో టీడీపీలో అరంగ్రేటంకు బ్రేక్ పడింది. అరెస్టు తర్వాత నారా భువనేశ్వరిని కలిసి సంఘీభావం ప్రకటించారు. ఒకానొక సమయంలో బైరెడ్డిరాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి చంద్రబాబు అంత అనుభవం నీ వయసుకు లేదు.. నీవు ఆయనను అరెస్టు చేయడం అర్ధరహితం... రాష్టంలో కులాలపరంగా, మతాల పరంగా చిచ్చుపెడుతున్నావంటూ ముఖ్యమంత్రిపై చిందులేశారు. గతంలో టీడీపీలో ఉన్నప్పటికి ఎన్టీఆర్ వర్గంగా కొనసాగేవారు. వచ్చేఎన్నికల నాటికి జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.**

**నంద్యాల విద్య, అక్టోబరు 02, ప్రభాతవార్తః**
ఉమ్మడి కర్నూలు జిల్లాలో బైరెడ్డిరాజశేఖర్‌రెడ్డికి ఒక గుర్తింపు ఉంది. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాలనే శాసించిన కుటుంబంలో బైరెడ్డి కుటుంబం ఒకటి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో నందికొట్కూరు సెగ్మెంట్‌లో 1994, 1999లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి గౌరు చరితారెడ్డిపై పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం నియోజకవర్గ పునర్విభజనలో నందికొట్కూరు ఎస్సీగా రిజర్వు అయింది. 2012లో టీడీపీని వీడారు. రాయలసీమకు జరుగుతున్న అన్యాయాల గురించి గళం విప్పారు. 2018లో కాంగ్రెస్‌లో చేరారు. తిరిగి ఆయన 2019ఎన్నికలకుముందు టీడీపీలో చేరారు. ఈక్రమంలో రాజకీయ శత్రువైన గౌరు వెంకటరెడ్డితో కలిసి ఎన్నికల్లో విజయం కోసం శ్రమించారు. అనంతరం టీడీపిని వీడి బయటికి వచ్చి కుమార్తె బైరెడ్డి శబరితో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాయలసీమలో నీరు, నిధులు, నియామకాల కోసం ఉద్యమాలు చేపట్టారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన సిద్ధేశ్వరం, సోమశిల ప్రాంతం వద్ద తీగల వంతెన వద్దని దీనికి బదులు బ్రిడ్జి కం బ్యారేజి నిర్మించాలని రాయలసీమలోని ప్రతిప్రాంతానికి వెళ్లి రైతులతో సంతకాలు సేకరించి డిల్లీలోని పెద్దలకు అందజేశారు.రాయలసీమలోని నంద్యాల జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టు ఉంది. మన జిల్లాలో ఉన్నా మన పొలాలకు సాగునీరు, తాగునీరు అందడం లేదు. దీనికితోడు కర్నాటకలోని తుంగభద్ర ప్రాజెక్టుపై అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మిస్తే నీళ్లు ఎలా వస్తాయంటూ పోరాటం చేశారు. నంద్యాల జిల్లాలో బైరెడ్డి చేరికతో టిడిపికి మంచి ఊపురానుంది. టీడీపీలో చేరితో నంద్యాల పార్లమెంటు సభ్యునిగా పోటీచేసేందుకు అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన వారసురాలు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి బీజేపీని వీడి టీడీపీలో చేరుతారా.. లేక బీజేపీ తరుపున ఎంపిగా బరిలో ఉండి తండ్రికూతురు ఎంపిగా నంద్యాల పార్లమెంటుకు పోటీ పడుతారా అన్న అంశం తేలనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి నంద్యాల జిల్లా రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.

## గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- ఎస్పీ కృష్ణకాంత్**

**కర్నూలు, అక్టోబరు 02, ప్రభాతవార్త :**
జాతిపిత మహాత్మాగాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రీల జయంతిలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మహాత్మ గాంధి ఆశయాలకు అందరూ కట్టుబడి ఉండాలన్నారు. అహింసా మార్గంలో నడిచి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కుటుంబాలకు, పిల్లలకు గాంధీజీ అహింసా మార్గాలు, సిద్ధాంతాల గురించి తెలియజేయాలన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. కష్టపడే మనస్తత్వం గురించి తెలియజేయాలన్నారు. ఇబ్బందులు, సమస్యలు వస్తే ఎదుర్కోవాలన్నారు. కుటుంబం, పిల్లల గురించి కూడా ఆలోచించాలన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్య లుంటే నేరుగా వచ్చి తెలియజేయవచ్చన్నారు. ఖచ్చితంగా ఆ సమస్యలను పరిగణలోనికి తీసుకుని పరిష్కరిస్తామన్నారు. సిబ్బంది సంక్షేమం కోసం ఏల్లప్పుడు కృషి చేస్తామన్నారు. అందరూ కుటుంబాలతో సంతోషంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, సిఐలు ప్రసాద్, శ్రీనివాస రెడ్డి, అబ్దుల్ గౌస్, రామయ్యానాయుడు, జాన్సన్ , ఆర్ ఐ రమణ ఉన్నారు.

## హింసే పరమావధిగా.. పాలన సాగిస్తున్న జగన్‌రెడ్డిని ఇంటికి పంపాలి



**కర్నూలు న్యూసిటి, అక్టోబరు 02, ప్రభాతవార్తః**
రాష్ట్రంలో హింసే పరమావధిగా మార్చుకొని పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డికి ఇంటికి సాగనంపాలని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. జాతిపిత మహాత్మగాంధీ జయంతిని పురష్కరించుకొని సోమవారం జిల్లా టిడిపి నాయకులు పార్లమెంటు అధ్యక్షులు శాసన మండలి టిడిపి ఉప నాయకుడు బిటి నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు కె ఇ కృష్ణమూర్తి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి మౌనం పాటించారు. ఈసందర్భంగా కెఇ కృష్ణమూర్తి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును జగన్‌మోహన్‌రెడ్డి అక్రమంగా అరెస్టుచేయించి జైల్లో పెటించారని,చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో, రాజమండ్రిలో వారి సతీమణి నారా భువనేశ్వరీ, ఢిల్లీలో నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అచ్చెన్నాయుడు "సత్యమేవ జయతే దీక్షలను" చేపట్టారని వారి దీక్షలకు సంఘీభావం తెలుపుతున్నామన్నారు. చంద్రబాబు అరెస్టుతో తాను ఎంతో బాధలో ఉన్నానని తన జన్మదిన వేడుకలు రద్దుచేసుకున్నట్లు తెలిపారు. సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశానికి మహాత్మగాంధీ స్వాతంత్ర్యం తెచ్చిపెట్టారని దేశం మొత్త స్వతంత్ర భారతదేశంగా పిలువబడుతుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సైకో జగనాంధ్రగా మార్చివేసి తన నిరంకుశ పాలనతో ప్రశ్నించిన వారిని జైలుపాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అండదండలతో, సకల దేవతల ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు తిరిగి ప్రజాక్షేత్రంలోకి వస్తారని పేర్కొన్నారు. రాష్ట్రం నుండి సైకో జగన్‌ను పారద్రోలేందుకు పోరాడతామని జగన్ ఎన్నికుట్రలు చేసినా జయించి న్యాయాన్ని గెలిపించుకొని కడిగిన ఆణిముత్యంగా చంద్రబాబు బయటకు వస్తారని ఈసందర్భంగా ఆపేర్కొన్నారు. కార్య క్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర కుమార్, పరమేష్, రవికుమార్, నాగరాజుయాదవ్, గున్నా మార్కు, బి రామాంజనేయులు, పి నారాయణరెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓ మహాత్మ....సైకో ప్రభుత్వానికి.. మంచిమనస్సు ఇవ్వండయ్యా..!



**- కేసులకు, జైళ్ళకు భయపడని బాబు**
**- పట్టణంలో 20వ రోజు నిరసన కార్యక్రమం**

**నంద్యాల విద్య, అక్టోబరు 02, ప్రభాతవార్తః**
మహాత్మగాంధీ ఆశయాలకు అనుగుణంగా నడవాల్సిన వైసీపీ ప్రభుత్వం ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తుందని ఈసైకో ప్రభుత్వానికి మంచి మనస్సు ఇవ్వండయ్య అంటూ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా సత్యమేవ జయతే దీక్ష శిబిరం నంద్యాల తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన రిలేనిరాహారదీక్షలు 20వ రోజుకు చేరుకున్నాయి. టిడిపి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు మౌలాన ముస్తాక్ అహమ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఇలియాస్, టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాబువలి, కౌన్సిలరు నాగార్జున, రాష్ట్ర మహిళా కార్యదర్శి కౌన్సిలర్ జైనాబి, 28వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి, బ్యాంకు తిమ్మయ్య, పిల్లి వెంకటేశ్వర్లు, జయప్రకాష్, బుజ్జి, మా బాష, ముర్తుజావలి, బేగ్, గుర్రం లక్ష్మీ, అయుబ్‌బాష, గుల్లిబాష, కుందూరు శివరామిరెడ్డిలు దీక్షకు సంఘీభావం తెలిపారు. వయస్సును గౌరవించకుండా కక్షసాధించడానికి అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ వల్ల మేలు జరిగినవారందరు ప్రపంచవ్యాప్తంగా బాబుకు మద్దతు తెలుపుతున్నారు. ప్రభుత్వ విధానాలపై ప్రజలు వార్నింగ్ ఇస్తున్నారన్నారు. టిడిపి కార్యకర్తలు, కేసులకు భయపడే మనస్థత్వం కాదన్నారు. రాష్టంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్యాయాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రశ్నించేవారిపై అన్యాయంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధిస్తుందని వారు పేర్కొన్నారు. మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి దీక్షలో కూర్చున్నవారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

## జాతిపిత గాంధీ ఆశయాలను ప్రతిఒక్కరు అచరించాలి : జిల్లా కలెక్టరు



**నంద్యాల, అక్టోబరు 02, ప్రభాతవార్తః**
జాతిపిత మహాత్మగాంధీ ఆశయాలు అలవర్చుకొని ప్రతిఒక్కరు ఆయన బాటలో నడవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం మహాత్మగాంధీ 154వ జయంతి వేడుకలను పురష్కరించుకొని పట్టణంలోని గాంధీచౌక్‌లో వున్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్, ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసాలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అహింస మార్గంలో నడిచి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీ కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన జీవితం ప్రపంచానికే స్పూర్తిదాయ కమన్నారు. దేశవ్యాప్తంగా ఆయన మహానీయున్ని తలుచుకోవాలన్నారు. గాంధీ నేర్పించిన సిద్దాంతాలు, ఆదర్శంగా తీసుకొని భావితరాల వారు తప్పకపాటించాలని పేర్కొన్నారు. గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్య సంకల్పాన్ని సాకారం చేసిన ఏకైక వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఉద్దేశ్యంతో గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకు ప్రభుత్వ సేవలు ఏర్పాటు చేశారన్నారు. సంక్షేమ పథకాలు అమలులో ఎలాంటి మధ్యవర్త ప్రమేయం లేకుండా పథకాలకు సంబంధించిన నిధులు వారి ఖాతాలో జమచేసి సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామస్వరాజ్యస్థాపన వైసీపీ ప్రభుత్వంలోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో విద్యేంద్రతీర్థులు..

**మంత్రాలయం,అక్టోబర్ 2,ప్రభాతవార్త :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై చిత్రపుర మఠం పీఠాధిపతి శ్రీ విద్యేంద్రతీర్థులు సోమవారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

## మహానందిలో భక్తుల రద్దీ

**మహానంది, అక్టోబరు 02, ప్రభాతవార్తః**
ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది. వరుస సెలవులు భక్తులు క్షేత్రానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.
**పల్లకీ సేవః** మహానందిలో క్షేత్రంలో సోమవారం సందర్భంగా శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు పల్లకీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈపల్లకీ సేవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజ అనంతరం ఆలయంలో ప్రదక్షణగా పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# పాఠశాలా.. మురికి కుంటా..!?

- కంపు కొడుతున్న కొలిమిగుండ్ల హైస్కూల్
- విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం - రోగాలు ప్రబలే అవకాశం
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ -పట్టించుకోని పాలకులు..
- ఐదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని దుస్థితి..





**మండలకేంద్రమైన కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాల ఆవరణం మురికి నీటితో కంపు కొడుతోంది. వర్షపు నీరు మొత్తం నెలల తరబడి ఉన్నత పాఠశాలలో నిల్వ ఉంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రభుత్వం నాడు- నేడు పథకం కింద పాఠశాలలను కార్పోరేట్‌కు ధీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా నేటికీ కొన్ని పాఠశాలల్లో కనీస వసతుల లేమి కలచి వేస్తోంది.**

**కొలిమిగుండ్ల, అక్టోబరు 2, ప్రభాతవార్త**
కొలిమిగుండ్ల ఉన్నతపాఠశాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేని కారణంగా పాఠశాలలో వర్షపు నీరు నెలల తరబడి నిలిచి చిన్నపాటి కుంటను తలపిస్తోంది. ఎక్కువ రోజులు నీరు నిల్వ వున్న కారణంగా మురికిగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో విద్యార్థులు పాఠశాల ఆవరణంలో క్రీడలు నిర్వహించుకోవాలన్నా, బయట తిరగాలన్నా తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ప్రధానంగా గత ఐదేళ్ల క్రితం ఉన్నత పాఠశాల ప్రహారీ గోడ కిందనే మీర్జాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి తారు రోడ్డు నిర్మించారు. అయితే ఆసమయంలో అర్‌అండ్‌బి అధికారులు నిర లక్ష్యంగా వ్యవహరించి పాఠశాల వర్షపు నీరు రోడ్డు దాటడానికి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర సమస్య ఏర్పడింది. దీంతో వర్షపు నీరు మొత్తం పాఠశాలలో నిల్వ వుండి విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొలిమిగుండ్ల హైస్కూల్లో ఇటీవలే బిసి పాఠశాలను కూడా విలీనం చేయడంతో 3,4,5 తరగతుల చిన్న పిల్లలు సైతం అక్కడే విద్యనభ్యసిస్తున్నారు. మొత్తం 580మంది విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్నారు. గత నాలుగైదేళ్లగా పాఠశాల ఆవరణం వర్షాకాలం మొత్తం మురికి కుంటగా మారుతున్నా ఇటు విద్యాశాఖ అధికారులు గానీ, అటు పాలకులు గానీ పట్టించుకోక పోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. విద్యకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం చిన్న చిన్న సపమస్యలను కూడా పరిష్కరించక పోవడాన్ని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గతంలో కొలిమిగుండ్ల మండలానికి మొత్తం కొలిమిగుండ్ల హైస్కూల్ మాత్రమే వుండేది. అసమయంలో ఎంతో మంది ఆసమయంలో కొలిమిగుండ్ల ఉన్నతపాఠశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నత అధికారులు, రాష్ట ఒంటస్థాయి అధికారులుగా విధులు నిర్వహించారు. ఇంతటి చరిత్ర కలిగిన కొలిమిగుండ్ల హైస్కూల్ ప్రస్థుతం మురికి కుంటగా మారడం పట్ల పలువురు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## మహాత్మగాంధీ బావితరాలకు ఆదర్శం

**- ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు**

**కర్నూలు రూరల్,అక్టోబరు 2,ప్రభాతవార్త**
మహాత్మగాంధీ బావి తరాలకు ఆదర్శమని ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎంతో శ్రమపడ్డాని,ఎన్నో అవమానాలు పొందాడన్నారు. అహింస మార్గం ఎన్నుకుని స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారిపై పోరాడి మనకు స్వాతంత్ర్యం సిద్ధింపచేసేలా గాంధీ పాటుపడ్డారన్నారు. భారతదేశానికి సత్యం,ధర్మం, అహింస అనే మూడు గొప్ప అంశాలను మన జాతికి ఆయన అందించారన్నారు. యావత్ దేశం సత్యం, ధర్మం,అహింసను జీవితాంతం పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గార్గేయపురం చెన్నకేశవ స్వామి దేవస్థాన చైర్మన్ తిరుపాల్ యాదవ్‌లు పాల్గొన్నారు.



# జగనన్నది ప్రజా సంక్షేమం.... చంద్రన్నది దోపిడీ సంక్షేమం

**- మంత్రి రోజాను విమర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే లబ్బి**



**మిడుతూరు, అక్టోబర్02, ప్రభాతవార్త ;** రాష్ట్రంలో సీఎం వైఎస్ జగననమోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమాన్ని అమలుపరుస్తుండగా, గతంలో దోపిడీ సంక్షేమాన్ని అమలుపరిచిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరసనలు వ్యక్తం చేయడం హాస్యాస్పదమని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి ఆరోపించారు. మండలకేంద్రమైన మిడుతూరులో సహకార సొసైటీలో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మనన్‌బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రాధాన్యత సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి మాట్లాడారు. ఒక చిన్న ఉద్యోగి అవినీతికి పాల్పడితే ప్రభుత్వం శిక్ష అమలు చేస్తుంది, అలాంటిది ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి ఒక మాజీ సీఎం అవినీతికి పాల్పడితే వారిని నిబంధనల మేరకు అరెస్టు చేస్తే టీడీపీ నాయకులు నిరసనలు వ్యక్తం చేయడం సిగ్గుచేటు అన్నారు. తప్పు చేయనప్పుడు కోర్టుకు వెళ్లి తమ నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. ప్రభుత్వాలు గానీ, రరభుత్వ అధినేతలు కానీ ఎవరైనా సరే రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలన్నారు. ప్రభుత్వంచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలు అధికార దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనని ఆయన అన్నారు. స్కిల్ దెవలప్‌మెంట్ కేసులో ఎవరికి దొరకని విధంగా అవినీతికి పాల్పడడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏసీబీ, సీబీ సీఐడీలు ప్రభుత్వ నిబంధనల మేరకు తమ పని తాము చేసుకోబోతున్నారే గానీ ఎవరి ఒత్తిడికి వారు పనిచేయడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ వారు దిగజారుడు రాజకీయాలు చేస్తూ ప్రజల ముందు చులకన అవుతున్నార న్నారు. దివంగత నేత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పేరుతో వ్యాధులకు గురై వచ్చిన వారికి చికిత్సలు చేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏరా ్టపవు చేసుకున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో నాలుగు అడుగులు ముందుకు వేసి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఇంటింటికి వెళ్లి ముందుగానే పరీక్షలు చేసి వ్యాధులను గురిత ంచి మెరుగైన వైద్యం అందిం చాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారన్నరు. ముఖ్యంగా ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి ఆరోగ్యం అందించే లక్ష్యంతో సీఎం ఈ కార్యక్రమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. ఇలా సీఎం జగన్ ప్రజా సంక్షేమ ధ్యేయంగా పరిపాలన పట్ల తన దృష్టిని పూర్తిస్థాయిలో కేంద్రీకరించి ముందుకు వెళ్తుంటే తాము చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై నిందలు వేయడం పద్ధతి కాదన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికే చంద్రబాబునాయుడు దాదాపు 20కి పైగా ముందస్తు స్టేలు తెచ్చుకోవడం దేనికి సంకేతమ న్నారు. మరోవైపు టీడీపీ నాయకులు మహిళల పట్లనీచంగా ప్రవరిస్తున్నారన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక మహిళలను గౌరవించలేక విమర్శించే వారిని దేశవ్యాప్తంగా ఖండించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదెల నాగతులసిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, బన్నూరు నాగిరెడ్డి, శివనాగిరెడ్డి, సర్పంచ్ స్వామిరెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**నంద్యాల, అక్టోబరు 02, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గాంధీ జయంతి, శాస్త్రీ జయంతి సందర ్భంగా పట్టణంలో టిడిపి నాయకులు కొవో ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రులు ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ మంత్రి ఫరూక్, ఆర్ఐసి మాజీ చైర్మన్ ఎవి సుబా ్బరెడ్డిలు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేసి 22 రోజులు కావస్తున్నప్పటికి ఈ ప్రభుత్వానికి ఇంకా చలనం కలుగలేదన్నారు. ఎలాంటి అవినీతి అరోపణలు లేకున్నా కేవలం కక్షసాధింపు చర్యగా అరెస్టు చేశారన్నారు. 40 సంవత ్సరాలు సుదీర్ఘ రాజకీయ అనుభవంలో చంద్రబాబుపై ఎలాంటి అవినీతి అరోపణలు లేవని జగన్ ప్రభుత్వం కేవలం కక్షసాధింపు చర్యగా ఈ అరెస్టు చేసిందన్నారు. అరెస్టుతో టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈనాలుగున్నర సంవత ్సరాల కాలంలో ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత నూరుశాతం ఉందన్నారు. చంద్రబాబు అరెస్టుతో ప్రపచంలో స్కిల్ డెవలప్‌మెంట్‌లోని ఉద్యోగాలు సాధించినవారంతా మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రామచంద్రారావు, ఎన్ఎండి ఫిరోజ్, బిసిసెల్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందనాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# గ్రామసమస్యలు పరిష్కరించేందుకు కృషి

**గోనెగండ్ల అక్టోబరు 2 ప్రభాతవార్త**

గ్రామంలో నెల కొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీడీవో నాగేష్,సర్పంచ్ హైమావతి అన్నారు.సోమవారం గోనెగండ్ల మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ హైమావతి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహంచారు.ఈ సమావేశంకు గ్రామ పెద్దలు వార్డు సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి నాలుగురోజులకు ఒక సరి కొళాయిలకు నీరు వస్తుందని దీంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున నీరు రోజు మార్చి రోజు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామంలోని ప్రజలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు.ఇందుకు స్పందించిన అధికారులు మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈవో సతీష్,మాజీ సర్పంచ్ రహంతుల్లా పలు వార్డుల సభ్యులు పాల్గొన్నారు.

# టిడిపి అధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

**మహానంది, అక్టోబరు 02, ప్రభాతవార్త:** మహానంది మండలంలోని టిడిపి మండల అధ్యక్షులు ఉల్లి మధు అధ్వర ్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మహానంది సమీపంలోని గాంధీ విగ్రహం వద్దకు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసనగా వెళ్లి నివాళు ్ల అర్పించారు. అనంతరం ఉల్లిమధు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని వైసీపీ ప్రభుత్వానికి కళ్లు తెరిపించేలా బుద్ధి ప్రసాదించాలని కోరుతూ గాంధీ జయంతి సందర ్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు,రాజమండ్రి జైలులో మరియు నారా భువనేశ్వరీ, నారా లోకేష్ చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు సంఘీభావంగా ర్యాలీగా వెళ్లి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో యూనిట్ ఇంచార్జీ కాకర్ల శివ, పెద్ది నాగశేఖర్, నాగరాజు, శ్రీరాములు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవార్డు గ్రహీతకు సన్మానం

**చాగలమర్రి, అక్టోబర్2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రిలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికురాలు బెస్ట్ ఉత్తమ అవార్డు అందుకున్న కమలమ్మను సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో డ్వామా పీడీ రామచంద్రారెడ్డి,ఎంపిపి వీరభద్రుడు,సర్పంచ్ తులశమ్మ అభినందించారు.గత నెల 28వ తేదిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛత మిషన్ రాష్ట్ర డైరెక్టర్ గంధం చంద్రుడు చేతుల మీదుగా గ్రామ పంచాయతీ ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలిగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమెను మండల విస్తరణాధికారి సుదర్శన్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు దక్కడం అభినందనీయమని వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ అడిషనల్ ప్రాజెక్టు అధికారి సాంబశివుడు,ఏపీవో నిర్మల,వార్డు సభ్యులు నారా ఓబులేసు,బురానుద్దీన్,షరీఫ్,షబ్బీర్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అవార్డు రావడంతో భాధ్యత పెరిగింది

**హొళగుంద,అక్టోబరు 2,ప్రభాతవార్త :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవార్డు రావడంతో తనపై మరింత భాధ్యత పెరిగిందని హొళగుంద ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డిసిబిసి శిక్షణ కేంద్రం నందు జరిగిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25కు సంబంధించిన పనులు ఎంపిక,పనులు ప్రణాళిక శిక్షణ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పద సంచాలకులు బి అమర్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య హాజరై పనుల ప్రణాళికలు సంసిద్ధం చేసుకోవాలని ఆదేశించారన్నారు. ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతున్న కార్యక్రమాలు అన్నీ కూడా ప్రజలు,సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని వారు తెలియజేశారన్నారు. అలాగే అన్ని విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు అందచేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆలూరు క్లస్టర్‌లో పాల్గొన్న మండలం నందు జిల్లా జాయింట్ కలెక్టర్,జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడిల చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కెబి సూర్యప్రకాష్,టిఏ పుల్లయ్య,ఎఫ్ఏ మంజునాథ్‌లకు అవార్డులు అందచేసినట్లు తెలిపారు. అలాగే ఇకమీదకూడా బాగా పనిచేస్తూ అందరు అవార్డులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు క్లస్టర్ ఏపిడి పక్కీరప్ప,ఏపిఓ భక్తవత్సల్యం,మండల టిఏలు,ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం..!

**- కర్నూలు జెసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి**



**ఆలూరు,అక్టోబరు 2,ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మ గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని.. వైెసిపి రాష్ట్ర నాయకులు,కర్నూలు జెసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహం నందు జాతిపిత మహాత్మగాంధీ 154వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికిపూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో తెర్నేకల్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మగాంధీ ఎనలేని సేవలు చేశారన్నారు. వారి అడుగుజాడల్లో సిఎం జగన్ నడుస్తూ గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి,ప్రజల శ్రేయస్సు కోసం అధికారం చేపట్టిన నాటి నుండి నిరంతరం శ్రమించి ప్రజానాయకుడిగా సిఎం జగనన్న పేరు తెచ్చుకోవడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో శేషాద్రిరెడ్డి,రాఘవేంద్ర, ఈరన్న,అశోక్‌రెడ్డి,పులి,రవి,శశి,బసవ తదితరులున్నారు.

# 'ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రత పాటించాలి'

**కొలిమిగుండ్ల, అక్టోబరు 2, ప్రభాతవార్త**

ప్రతి మనిషి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైసీపీ నాయకులు అంబటి చంద్రమోహన్‌రెడ్డి, ఎపిఓ గంగన్న పెర్కొన్నారు. సోమవారం కొలిమిగుండ్ల మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని నిర్వహించారు. చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ సంస్థ వారి ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామీణ విద్య సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ సమత, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తాం

**హొళగుంద,అక్టోబరు 2,ప్రభాతవార్త :** పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు గ్రామసభ సమావేశం నిర్వహించారు. ముందుగా మహాత్మగాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాగే మండల అభివృద్ధి కార్యాలయం నందు ఎంపిపి తనయుడు ఈసా,షేక్షావలి,కోఆప్షన్‌మెంబర్ సాయిభేష్,వైస్ ఎంపిపి భర్త హనుమప్ప,శేషప్పలు మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రతి 3నెలలకోసారి గ్రామసభ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్‌ల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,వార్డుమెంబర్ అబ్దుల్ రహిమాన్,అమీద్,రవి,విద్యుత్ అధికారులు కృష్ణ,మౌనేష్ ఆచారి,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు,అంగన్‌వాడి కార్యకర్తలు,ఏఎన్ఎంలు తదితరులున్నారు.

# చివరికి సత్యమే గెలుస్తుంది

**చాగలమర్రి,అక్టోబర్2,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ విషయంలో చివరికి సత్యమే గెలుస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నిరసనగా సోమవారం చాగలమర్రి తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు సత్యమేవ జయతే కార్యక్రమానికి మద్దతు పలికారు.ఈ సందర్భంగా చాగలమర్రిలోని గాంధీసెంటర్‌కు చేరుకుని గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి నిరసన తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలాంటి తప్పుచేయని తమ నాయకుడిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఎక్కడ ఉన్న చివరికి న్యాయమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను ఈరోజు యావత్ ప్రపంచమే ఖండిస్తుందని తెలిపారు.ప్రతిఒక్కరు సైకో ముఖ్యమంత్రి పోవాలని సైకిల్ రావాలని కోరుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొలిమి ఉసేన్‌వలి,నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్ పర్సన్ సల్ల నాగరాజు,కొలిమి షరీఫ్,మౌలాలి,గుత్తి నరసింహులు, అనిఫ్,మాబులాల్, ఖలీల్,మదర్‌సా,నాగూర్,సుబ్బారెడ్డి,ఖాజా రసూల్,సుబ్బారావు,గఫార్,కసినేని ఓబులేసు,అస్రఫ్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మని అడుగుజాడల్లో నడవాలి

**తుగ్గలి,అక్టోబరు 2,ప్రభాతవార్త**

ప్రతిఒక్కరు జాతిపిత మహాత్మగాంధీ అడుగుజాడల్లో నడవాలని తుగ్గలి తహశీల్దార్ రవి,తుగ్గలి ఎస్ఐ మల్లికార్జునలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయం,తుగ్గలి పోలీస్‌స్టేషన్‌లో వేర్వేరుగా గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవి,ఎస్ఐ మల్లికార్జునలు వేర్వేరుగా మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన జాతిపిత మహాత్మగాంధీ అడుగుజాడల్లో ప్రతిఒక్క భారతీయ పౌరులు నడవాలన్నారు. భారతీయుడు మువ్వెన్నల జెండాను ఎగురవేసి సగర్వంగా చెయ్యెత్తి జై కొడుతున్నాడంటే అది మహనీయుడు గాంధీజీ చేసిన త్యాగం వలనేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# రైతు మిత్రుడు వీరరాజు దొర మృతి..



**కోసిగి, అక్టోబరు 2, ప్రభాతవార్త :** వ్యవసాయంలో రైతులకు మిత్రుడిగా ఉంటూ వారికి నిత్యం వ్యవసాయ సలహాలను అందిస్తూ రైతుల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న అరికెర వీరరాజు దొర(70) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు..కోసిగికి చెందిన ప్రముఖ ఎరువుల దుకాణం యజమాని, కోసిగి దొరలకు సంబందించిన వ్యక్తి అరికెర వీరరాజుదొర ఎప్పుడు కూడా రైతులు వేసుకున్న పంటలకు సంబందించి దిగుబడులు సాధించేలా సలహాలు ఇస్తూ తనదైన శైలిలో రైతుల నుండి ఆదరణ సంపాదించుకుని మండలంలో రైతులకు మిత్రుడిగా పేరుతెచ్చుకున్నాడు..ఉల్లిగడ్డల వ్యాపారం చేస్తూ కోసిగిలో పండించే ఉల్లిపంటలను చెన్నై వరకు, ఇటు తాడేపల్లి గూడెంకు పంపుతూ కోసిగి పేరును అంతరాష్ట్రాలకు పరిచయం చేసిన ఘనత వీరరాజుదొరదే.. ముఖ్యంగా ప్రతి నిత్యం దైవ భక్తితో ఉంటూ రైతులకు ఇబ్బందులు ఎదురైతే వారితో మమేకమై వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి తనకు వీలైనంత వరకు సహాయం చేస్తూ రైతులకు నాలుకగా ఉండేవాడని ఉత్తమ రైతు సీపీ ఈరన్న తెలిపారు.. కాగా వీరరాజుదొర మృతిని మండలంలోని రైతులు జీర్ణించుకోలేక పోతున్నారు..ఈయనకు ముగ్గురు కుమారులు, ఒక కూతురు ఉంది..

# తాటాకుచప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదు..!

**- ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్,జ్యోతి**

**ఆలూరు,అక్టోబరు 2,ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వం తాటాకుచప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని ఆలూరు తాలుక తెదేపా మాజీ ఇంచార్ జ వైకుంఠం శివప్రసాద్,జ్యోతిలు అన్నారు. సోమవారం తెదేపా అధినేత,మాజీ సిఎం చంద్రబాబునాయుడు చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు మద్దతుగా ఆలూరులో సత్యమేవ జయతే దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలూరు పట్టణంలోని వైకుంఠం శివప్రసాద్ ఇంటి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి దీక్షలో పాల్గొన్నారు. ఓ యువకుడు గాంధీ వేషాధారణలో మౌనదీక్ష చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో వారు మాట్లాడుతూ బాబుతో మేము సైతం అంటూ పెద్దఎత్తున తెదేపా నాయకులు,మహిళలు దీక్షలో పాల్గొన్నారు. రానున్న 2024ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తెదేపా జెండా ఎగురవేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అవుతారని వారు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను నేరవేర్చాలి

**ప్యాపిలి అక్టోబరు2ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీజీ అనుసరించిన అహింస సిద్ధాంతాలను పాటించి మహత్ముని ఆశయాలను యువత నేరవేర్చాలని తాహసిల్దార్ చంద్రశేఖర్‌వర్మ కోరారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జాతిపిత జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ అహింసతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు మహాత్మగాంధీ అని కోనియాడారు. నిరాడంబరంగా జీవితాన్ని గడిపి ప్రజలకు ఆదర్శవంతంగా నిలిచారని పేర్కొన్నారు. జాతిపిత సేవాభావాలను, శాంతియుత జీవనాన్ని ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ విగ్రహానికి ఎపియూడబ్లూజే వినతి

**ఎమ్మిగనూరు, అక్టోబర్02 ప్రభాతవార్త:**

ఐజేయూ పిలుపు మేరకు ఎపియూడబ్లూజే రాష్ట్ర, జిల్లా కమిటిల ఆదేశాల మేరకు సేవ్ జర్నలిజం దేను ఎమ్మిగనూరులో ఘనంగా తాలుకా, పట్ట ణ కమిటిల అధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముందుగా మహాత్మ గాంధీ విగ్రహానికి పూలామాల వేసి ఘన నివాళి అర్పించి వినతి పత్రని సమర్పించారు. ఈసందర్భంగా తాలుకా అధ్యక్షులు బి శ్రీనివాస నాయుడు, పట్టణ అధ్యక్షులు జీబి పరమేశ్వరులు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర,జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలిని అర్హులైన విలేకర్లకు అక్రిడేషన్స్, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి, ఉచితంగా ప్రవేట్ కార్పొరెట్ విద్యసంస్థలలో విద్యాను కల్పించాలని, కార్పొరేట్ పరిదిలో వైద్య సౌకర్యలు అందించాలని ప్రభుత్వలు ప్రత్యేకంగా జీఓలును తీసుకోని తీర్మానాలు చేయాలని ప్రభుత్వాలకు, ప్రజలకు వారదిగా నిరతరం చాలిచాలని జీతాలతో జీవితాలను గడుపుతున్న వారికి వేతనాలను కూడా ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో చిన్నఆకుల నాగరాజు, వి రామక్రిష్ణ, నూరహ్మద్, శివ, నాగరాజు, ఈరన్న, ఆశోక్, జగదీష్, ఆవుల శ్రీనివాసులు, సి నాగరాజు, ఎల్లయ్య, ఈరన్న, రవికుమార్, బాలాజీ, అబ్దుల్లా తదితరులు పాల్గోన్నారు.

# రాయితీ శనగల కోసం పేర్లు నమోదు చేసుకోండి

**కోవెలకుంట్ల,అక్టోబరు 2,ప్రభాతవార్త**

రబీ సీజన్ అక్టోబరు నుండి అరంభమైదని రైతుల కోసం ప్రభుత్వం రాయితీ శనగ విత్తనాలు మంజూరు చేసిందని వాటి కోస ం నేటి నుండి అన్ని అర్‌బికేల్లో విత్తన నమోదు కార ్యక్రమము జరుగు తుందని రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని ఎఓ నిరంజన్ చెప్పారు.ఇందులో ప్రభుత్వం పూర్తిగా ధర క్వింటాలుకు 8100కాగా అందులో రాయితీ పోను రైతులు కిలో రూ 48.60పైసలు చెల్లించాలని చెప్పారు. మీరు చెల్లించిన తర్వాత అదే అర్‌బికేలో శనగలను తీసుకోవచ్చని చెప్పారు.

# గూడూరులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**- హజరైన కోడుమూరు ఎమ్మేల్యే డాక్టర్ సుధాకర్**



**గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జాతీపితా మహాత్మగాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కోడుమూరు ఎమ్మేల్యే డాక్టర్ సుధాకర్ హజరయ్యారు. అనంతరం ఆయన మహాత్మ గాంధీ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈయన వెంట గూడూరు నగర పంచాయితీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న,కౌన్సిలర్లు ఖలీల్‌భాష,నందకిశోర్,టీచర్ కిశోర్,వైకాపా నాయకులు బుజుకు ప్రవీణ్,ప్రభాకర్,మండల కన్వీనర్ ఆబేలు,దండు శ్రీను,ట్రక్కు మధు,బండిరాజు,సుంకప్ప తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ అందరికి ఆదర్శప్రాయుడు

**గోనెగండ్ల అక్టోబరు 2 ప్రభాతవార్త :**

జాతీపిత మహాత్మగాంధీ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని ఆయన పాటించిన సత్యగ్రహం నిత్య నూతనం అని గోనెగండ్ల ఎంపీడీవో నాగేష్,మేజర్ పంచాయతీ సర్పంచ్ హైమావతి,సతీష్‌కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని సంతమార్కెట్ ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహానికి 154వ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళి ఆర్పించారు.అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.గోనెగండ్ల గ్రంథాలయం నందు గ్రంథాలయంలో గాంధీజీ సర్ధార్ వల్లబాయి పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు.మాజీ సర్పంచ్ రహంతుల్లా,అడ్వకేట్స్ చంద్రశేఖర్,నూరఅహ్మద్, కొత్తింటి ఫకృద్దిన్,శానిటరీ ఇన్స్‌పెక్టర్ మలాంగ్‌బాషా, అనిల్‌కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**కేజీబీవీ పాఠశాలలో :** గోనెగండ్లలో కేజీబీవీ పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు గాంధీజీ జయంతిని పురష్కరించుకొని పాఠశాల అవరణంలో మొక్కలు నాటడంతో పాటు పరిసరాలలో చెత్తను తొలిగించి శుభ్రపరిచారు.ఈ సందర్భంగా పాఠశాల ఎస్‌వో విద్యావతి ప్రసంగించారు.

# ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు

**నందికొట్కూరు,అక్టోబర్ 2,ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ 154వ జయంతి సంధర్భంగా నాయకులు, అధికారులు ఘనంగా నివాళీలు అర్పించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ పి.కిషోర్, యం.పి.డి.ఓ కార్యాలయంలో ఎం.పి.పి.మురళీకృష్ణారెడ్డి, ఎం.పి.డి.ఓ.శోభారాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వపు విద్యార్థులు, రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో సర్పంచ్ రవియాదవ్ ఆధ్వర్యంలో మాత్మగాంధీకి నివాళీలు అర్పించారు.

**కొత్తపల్లి :** కొత్తపల్లి మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో మహాత్మగాంధీ 154వ జయంతి సంధర్భంగా గ్రామ సర్పంచ్ బుర్రబోయిన లక్ష్మీదేవి, సి.పి.ఐ.మండల కార్యదర్శి కేతం, వెంకటశివుడుయాదవ్ గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**వెలుగోడు:** మండల కేంద్రంమైన వెలుగోడులో యం.పి.పి.లాలం రమేష్ ఆధ్వర్యంలో సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అంధించిన జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రాంమోహన్‌రెడ్డి, రఘుస్వామిరెడ్డి, ఉపాధ్యక్షులు శంకర్‌నాయక్, గోవర్ధనరెడ్డి, కాటపోగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుంది



**పత్తికొండ,అక్టోబరు 2,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాక్షసపాలన కొనసాగు తుందని తెదేపా రాష్ట్ర యువ నాయకులు బత్తిన లోకనాథ్,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట్రాముడులు అన్నారు. తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేస్తున్న రిలేనిరాహార దీక్షలు సోమవారం 19వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో మాజీ సర్పంచ్ లోకనాథ్,తిప్పన్న,శ్రీనివాసులు,ఎద్దులదొడ్డి సర్పంచ్ రాముల విజయ్,మాజీ సర్పంచ్ వీరేష్,చక్రాల మునినాయుడు,ఎంపిటిసి మధు,గోవిందు,సోమ్లానాయక్‌లు కూర్చున్నారు. ఈ దీక్షల్లో కూర్చున్న వారికి టిడిపి నాయకులు పెరవలి పురుషోత్తమ్‌చౌదరి,తిమ్మయ్యచౌదరి,అలంకొండ నబీ,మర్రిశ్రీరాములు, మనోహర్‌చౌదరి,రామానాయుడు,అశోక్,రఫీ,జూటూరు ఈశ్వరప్ప,గణపతి, తిరుపాల్, రవీంద్రనాథ్‌చౌదరిలు,జనసేన నాయకులు రాజశేఖర్‌లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కక్ష్యసాధింపుతోనే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమ కేసులో ఇరికించారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు దుర్మార్గమని ఒక నియంతపై పోరాటం కోసం బాబుకు తోడుగా మేముసైతం అంటూ రిలే దీక్షల్లో కూర్చున్నామని తెలిపారు. రాష్ట్రంలో రాక్షసపాలన పోవాలంటే చంద్రబాబు రావాలన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని 2024లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వటాల వాసులను పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్2,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని కొలిమిగుండ్ల సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైన కల్వటాల వాసులను బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సోమవారం పరామర్శించారు.ఈ మేరకు కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రాంమోహన్‌రెడ్డి,చౌదయ్యలు పెళ్లిపత్రికలను పంచేందుకు మోటర్ సైకిల్ పై వెలుతుండగా కొలిమిగుండ్ల వద్ద ట్రాక్టర్ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాంమోహన్‌రెడ్డి,చౌదయ్యలు తీవ్రంగా గాయపడగా బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి వెంటనే ఆసుపత్రికి చేరుకుని వారిని పరామర్శించారు.అదే విధంగా ఆ ప్రమాద సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు.స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.బీసీ రాజారెడ్డి వెంట కల్వటాల సర్పంచ్ వెంకటకృష్ణారెడ్డి,గ్రామ టీడీపీ నాయకులు ఉన్నారు.

# అక్రమ వెదుర్లు పట్టివేత -అటవీ అధికారి నాసిర్‌ఝా

**బండిఆత్మకూరు, అక్టోబరు 02, ప్రభాతవార్త:** గత నెల 30వ తేది తెల్లవారుజామున అక్రమంగా వెదర్లు తరలిస్తున్నట్లు నంద్యాల డిఎఫ్ఓ వినీత్‌కుమార్ అదేశాల మేరకు మండలంలోని ఫారెస్టు అఫీసర్ నాసిర్‌ఝా అటవీ సిబ్బంది అధ ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. మండలంలోని ఎరుకలకాలనీ వద్ద ఏపీ21టిఎక్స్3195 వాహనాన్ని గుర్తించి అందుల్లో అల్లినగంపలతో పాటు వెదుర్లను పట్టుకోవడం జరిగిందన్నారు.వీటికి సంబంధించిన పర్మిట్‌ను అడగ్గా వారి ఎలాంటి పర ్మిట్ లేకపోవడంతో అధికారులు వాహనాన్ని స్వాధీనం చేసుకొని తరలించేందుక సిద్దమయ్యారు. ఈక్రమంలో అటవీ అధికారులపై కొందరు వాగ్వివాదానికి దిగారు. దీంతో సిబ ్బంది ఫారెస్టు రేంజర్‌కు సమాచారం ఇవ్వడంతో రేంజర్ పోలీస్‌సిబ ్బందిని ఘటన స్థలానికి తీసుకువెళ్లి వాహనాన్ని బండిఆత్మకూరు రేంజ్ కార్యాలయానికి తరలించే సమయంలో గ్రామస్తులు వాటిలో ఉన్న గంపలను వెదుర్లును లాక్కెళ్లారు. సోమవారం అల్లినగంపలను, వెదుర్లను స్వాధీనం చేసుకొని బండిఆత్మకూరు అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు నాసిర్‌ఝా తెలిపారు. ఎరుకల కాలనీకి చెందిన మల్లె ఆంజనేయులు, అలియాస్ ఆనంద్, మల్లె రంజిత్, బంగి శ్రీనాథ్‌లపై అటవీచట్టా ల ప్రకారం కేసునమోదు చేయడమే కాకుండా వీరిపై కేసు నమోదు చేయడం జరిగింది. మండల అటవీశాఖ అధికారి నాసిర్‌ఝా తెలిపారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గడివేముల, అక్టోబర్02, ప్రభాతవార్త ;** మండలవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో సోమవారం నాడు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గడివేముల పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఉప సర్పంచ్ బాలచిన్ని గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# అవార్డు అందుకున్న క్షేత్ర సహాయకుడు విఎం మధు

దేవనకొండ,అక్టోబరు 2,ప్రభాతవార్త ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తెర్నేకల్ గ్రామం పంచాయతీ క్షేత్ర సహాయకుడు విఎం మధుకు గాంధీ జయంతి సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్నాడు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు అధిక పనులు కల్పించడంతో తమకు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని విఎం మధు తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ శివరాజు ఉత్తమ ప్రతిభ అవార్డును జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నాడు. ఉత్తమ అవార్డు అందుకున్న వారిని ఏపిఓ కృష్ణమూర్తి అభినందించారు.

# విజయవంతంగా ముగిసిన గ్రామసభ

**- మేజర్ పంచాయతీని అభివృద్ధిలోకి తీసుకువెళ్దాం - సర్పంచ్ కొమ్ముదీపిక**

పత్తికొండ,అక్టోబర్2,ప్రభాతవార్త: పత్తికొండ స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమ్ము దీపిక,గ్రామ పంచాయతీ గౌరవాధ్యక్షులు నాగరత్నమ్మ,ఈవో నరసింహులు పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీని అభివృద్ధిలోకి తీసుకువెళ్దామని వారు గ్రామసభలో ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం వారు గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో ప్రతి వీధిలో పరిశుభ్రత పై,అక్రమ కట్టడాలను వెంటనే తొలగించేందుకు చర్యలు చేపడతామని వారు తెలిపారు.రోడ్డు పై చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకూడదని ప్రతి వీధిలో చెత్త సేకరణ బండ్లను తిప్పుతున్నామని వారు తెలిపారు.కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా వీధుల్లోకి వచ్చిన చెత్త బండ్లల్లోనే వేయాలని వారు సూచించారు.పత్తికొండ పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామ సచివాలయ అధికారులు,గ్రామ పంచాయతీ సిబ్బంది బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,వలంటీర్లు మరియు వార్డుమెంబర్లు లింగన్న,సుంకన్న,బండి మస్తాన్,మేకల రామాంజి,టైలర్ వెంకటేష్,గ్రామ పంచాయతీ సిబ్బంది నాగోలాల్, చెన్నయ్య,సతీష్,మర్రిస్వామి,మనోహర్,ఉచ్చురప్ప తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజమ్ డే

**- జర్నలిస్ట్‌ల ర్యాలీ గాంధీ విగ్రహానికి నివాళులు సమస్యల వినతిపత్రం అందజేత**

**బనగానపల్లెరూరల్, అక్టోబర్2, ప్రభాతవార్త:** అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మార్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు జాతీయ స్థాయిలో జర్నలిస్ట్‌ల అపరిష్కృత డిమాండ్లను సాధించుకునే కార్యక్రమంలో భాగంగా సేవ్ జర్నలిస్ట్‌ల డే కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం ఏపీయుడబ్ల్యూజే జాతీయ, రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు బనగానపల్లె పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు, బనగానపల్లె నియోజకవర్గ వార్త ఇన్‌చార్జ్ సాధనగిరి రామదాసురెడ్డి, 99టీవీ షేక్ మదర్‌ల ఆధ్వర్యంలో ఉదయం స్థానిక ఏపీయుడబ్ల్యూజే సభ్యులు సేవ్ జర్నలిజమ్ డే నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక తహీసల్దార్ కారా ్యలయం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి గాంధీ విగ్రహానికి నివాళులర్పించి జర్నలిస్ట్‌లు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గాంధీ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో జర్నలిస్ట్‌ల సమస ్యలు పరిష్కారంకాలేదని, అడ్డగోలు నిబంధనలతో అక్రిడేషన్లను అరకొరగా జారీ చేశారన్నారు. గుర్తింపు



కార్డులతో సంబంధం లేకుండా అక్రిడేషన్లను జర్నలిస్ట్‌లందరికి ఇవ్వాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, జర్నలిస్ట్‌ల పై దాడులు చేసినవారిని కఠినంగా శిక్షించాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గాంధీ విగ్రహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వార్త ఎడిటర్ ఉప్పు రాజశేఖర్, మదన్‌న్యూస్ ఛానల్ మదన్‌మోహన్, పీవీఆర్ సంద్ర నారాయణ, విశాలాంధ్ర హరికృష్ణారెడ్డి, బిగ్ టీవీ సయ్యద్ ఉసేన్, వార్తరూరల్ జి.వి.సుబ్బయ్య, స్వాతికిరణం సాగర్, ఆంధ్ర వాయిస్ పరమేశ్వం ్రెడ్డి, రాయల సీమ నూ ్యస్ యామ విశ్వనాథరెడ్డి, తరుణం న్యూస్ వెంకటేశ్వరరెడ్డి, సీమరత్నం దాట్ల జానకి రామ్, వార్త సాక్షి మధు, జనం న్యూస్ మురళీకృష్ణ, పల్లెవెలుగు, తెలుగుప్రభ, న్యాయం నూ ్యస్ దేవగుడి మహబూబ్ బాషా, అంకురం నాగేంద్రప్రసాద్, ఎక్స్ ప్రెస్ న్యూస్ జన్నల కిరణ్, పీఎం 9 బాషా, ఎస్ఎస్ఐ ప్రియా 46 మల్లికార్జున, న్యాయం నూ ్యస్ రాజేష్, మహబూబ్ బాషా, శ్రీ సూర్య గణపతి, ఆర్‌బీ 9 ఎం.సురేష్, జనం న్యూస్ కె.సు బ్రహ్మణ్యం, సత్యతేజ న్యూస్ సాక్షి రాజేష్, ఎస్ఎస్‌ప్రియా 46 ఎస్.హాజీ బాషా విజయనేత్ర, యు.కంబిరెడ్డి ఎస్‌వీ 99టీవీ, ఎస్. సుబ్బరాయుడు న్యాయం న్యూస్, డి.మురళీ జనం న్యూస్ తదితరులు పాల్గొన్నారు.

## అకస్మికంగా ఉపాధ్యాయుడి ఇంట్లో ఎన్ఐఏ సోదాలు

**ఎమ్మిగనూరు, అక్టోబర్02 ప్రభాతవార్త:**



ఎమ్మిగనూరు పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు దేవేంద్రబాబు ఇంట్లో ఎన్ఐఏ అధికారులు సోమవారం అకసి ్మకంగా ఉదయం 5.30 గంటల సమయంలో సోదాలు నిర్వహించారు. ఈసందర్బంగా దేవేంద్రబాబు విలేకర్లతో మాట్లాడుతూ ఎన్ఐఏ అధికారులు సీఆర్‌సి 160 నోటీస్ ఇచ్చి ఈనెల 8వ తేదిన హైదారాబాద్ ఎన్ఐఏ కార్యలయంలో విచారణకు హాజరుకావాలని అని అన్నారు. 2021లో హైదారాబాద్ ఎన్ఐఏ నమోదు చేసిన కేసు విచారణలో తమ పేరు ఉందని అధికారులు తెలపారు. దాదాపు 20 మంది పోలీసులు ముకుమ్మడిగా ఇంట్లోకి చోరబడి సోదాలు నిర్వహించారు. తనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని కేవలం అనుమానంతో సోదాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో సోదాలు చేసి హెచ్ ఆర్‌ఎఫ్ వేసిన మణిపూర్ పాంప్లెట్‌లను, మార్కిస్టు పత్రిక మ్యాగజైన్‌లను తన సెల్‌ఫోన్ రెండు సింకార్డులను ఎన్ఐఏ అధికారులు సిజ్ చేసినట్లు దేవేంద్రబాబు తెలపారు, ఏన్ఐఏ అధికారులకు విచారణకు పూర్తిగా సహకరిస్తానన్నారు. దేవేంద్రబాబు హ్యూమన్ రైట్స్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శిగా పనులు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగిగా కౌతాళం మండల కామవరం గ్రామంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్విహిస్తున్నాడు.

## గూడూరులో సేవ్ జర్నలిజం దినోత్సవ వేడుకలు

**గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త ః** మండల కేంద్రమైన గూడూరులో సోమవారం మండల ఎపిడబ్ల్యుజెయు ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు స్థానిక గాంధీ విగ్రహం దగ్గర గాంధీ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారు పత్రికా స్వేచ్ఛకు ప్రత్యే ్యక చట్టాలు ఏర్పాటు చేయాలని కోరుతూ జర్నలిస్టులు వినతి పత్రాన్ని గాంధీ విగ్రహానికి సమర్పించారు. ఈకార్యక్రమంలోస్థానికజర్నలిస్టులు ఉరుకుంద, శ్రీనివాసనాయుడు, దౌలత్‌ఖాన్, కిరణ్‌కుమార్, లక్ష్మన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పూజ్యబాపూజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యాంను సియం అమలు చేశాడు

**కోవెలకుంట్ల, అక్టోబరు 2, ప్రభాతవార్త :** పూజ్యబాపూజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యము మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశాడని మేజరు పంచాయితీ ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. గాందీజీ జయంతిని పురస్కరిం చుకుని స్థానిక అమ్మవారి శాల వద్ద ఉన్న మహాత్మగాంధీజీ, విగ్రహనికి, పంచాయితీలో లాల్‌బహుదూర్ శాస్త్రి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భముగా అయన మాట్టాడుతూనాడు గాందీజీ పల్లె సీమలు దేశానికి ప్రగతి సోపానాలని అందుకే గ్రామ స్వరాజ్య స్థాపన జరుగాలని కోరేవాడని చెప్పారు. అందుకే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యము అమలు చేస్తున్నాడని చెప్పారు ఈకార్యక్రమంలో ఈఓ గోపినాద్, సప్తగిరి పాఠశాల కరస్పాడెంట్ నాగేశ్వరరెడ్డిలు సిబ్బంది పాల్గొన్నారు.



## మహాత్ముడి అడుగుజాడల్లో నడుద్దాం

**జూపాడుబంగ్లా ,అక్టోబర్ 2, ప్రభాతవార్త :** మహాత్ముడి అడుగుజాడల్లో నడిచి అందరికి ఆదర్శంగా నిలువాలని తహశీల్ధార్ పుల్లయ్య అన్నారు. మహాత్మగాంధీ జయంతి వేడుకలు మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాల యాల్లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జూపాడుబంగ్లాలోని తహశీల్ధార్, ఎంపిడిఓ, వెలుగు కార్యాలయాల్లో మహాత్ముడి చిత్రపటాన్ని పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పారుమంచాల, లింగాపురం, తరిగోపుల, తంగడంచ, మండ్లెం, జూపాడుబంగ్లా తదితర గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో కూడా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తహశీల్ధార్ పుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ సమయపాలన, క్రమశిక్షణ, నిజాయితీ వంటివి కొనసాగించిన గాంధీజీ పోరాటంలో అంతే నిబద్దతతో ముందుకు సాగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్ నాగన్న, లింగాపురం సర్పంచ్ నాగార్జున రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నూర్జహాన్, ఈఓపిఆర్‌డి మోహన్ చక్రవర్తి ఎంపిపి సువర్ణమ్మ, పిఆర్ ఎఈ బషీర్, విఆర్ఓ ఈశ్వరయ్య, విఆర్ఎలు పాల్గొన్నారు.



## గార్గేయపురంలో గాంధీ జయంతి వేడుకలు

**కర్నూలు రూరల్, అక్టోబరు 2, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో మహాత్మగాంధీజీ 154వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ముందుగా సర్పంచ్ సోమేశ్వరమ్మ, ఎంపిటిసి జ్యోతిలత, పంచాయతీ సెక్రటరీ పురుషోత్తం, వైసిపి సచివాలయ కన్వీనర్లు ఆర్ ఏసేపు, టి సురేష్‌లు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ మహాత్మగాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. సత్యం, ధర్మం, అహింస అనే మూడు ప్రధానమైన అంశాలను జాతిపిత మన జాతికి రూపొందించారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటరీలు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి..

- కుల, మతాలకు అతీతంగా పోరాటం చేసిన మహనీయుడు..
- ఘనంగా గాంధీజీ 154వ జయంతి వేడుకలు..

**కోసిగి, అక్టోబరు 2, ప్రభాతవార్త**

మహాత్మగాంధీజి ఆశయాలను ఆయన ఆలోచనలను కొనసాగిం చాలని ముఖ్యంగా మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అన్నారు.. సోమవారం స్థానిక మేజరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అయ్యమ్మ అధ్యక్షతన. ఎంపీపీ లవకుశ ఈరన్న ఆధ్వర్యంలో మహాత్మగాంధీ 154వ జయతి వేడుకలను జరుపుకున్నారు.. ముందుగా గాంధీజి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు..ఈ సందర్బంగా సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ మాట్లాడుతూ శాంతియుతంగా భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు.. కుల, మత, ప్రాంతాల బేధం లేకుండా అన్ని వర్గాల వారిని కలుపుకుని పోరాటం చేసిన మహనీయుడన్నారు.. ముఖ్యంగా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయాలను స్థాపించి గ్రామస్థాయిలోనే ప్రజలకు స్వయం పరిపాలన చేరువ చేసారని చెప్పారు.. వీటి ద్వారా సంక్షేమ అభివృద్ధి పథకాలు అందరికి అందుతున్నాయన్నారు.. ప్రతి యువత గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని కోరారు.. అహింసా మార్గాన్ని ఎంచుకుని స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు చేసారని గుర్తు చేసారు.. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి రశీద్, నాయకులు బుల్లి నరసింహులు, హోళగుంద కోసిగయ్య, రాముడు, బండ్ల గోవిందు, కురువ మల్లయ్య, సంజిపోగు రాజేష్, ఎరుకల లక్ష్మన్న, ముకుంద కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**బండిఆత్మకూరు, అక్టోబరు 02, ప్రభాతవార్త ః**

మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా గాంధీజి విగ్రహానికి మండలాధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, ఎంపిడిఓ వాసుదేవ గుప్తా, ఈఓఆర్డి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ ముంతల మధురాణి, జేసిఎస్ కన్వీనర్ పుల్లారెడ్డి, వైస్ సర్పంచ్ రామలింగేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ సంధ్య, జమాల్‌బాషలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర ్బంగా ఎంపీపీ మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజాన్ని జగనన్న సాధ్యం చేస్తున్నారన్నారు. మండలంలోని యర్రగుంట్ల, జిసిపాలెం, బండిఆత్మకూరు గ్రామాల్లో సర్పంచులు సంధ్యారాణి, కాలూరి శ్వేతాకుమార్, ఉప సర్పంచ్ లింగారెడ్డిలు గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.

## గూడూరులో టీడీపీ మౌన ధీక్ష

**గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త ః** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం గూడూరు పట్టణంలో సత్యమే వైజయతే కార్యక్రమంలో భాగంగా టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ నాయకులు చరణ్‌కుమార్ మౌనదీక్ష చేపట్టారు. ముందుగా ఆయన స్థానిక విగ్రహం దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం చంద్రబాబు అరెస్టుకి నిరసనగా మౌన ధీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెట్టుకింద మద్దిలేటి, రేముల గోవిందు, రామచంద్రుడు, గుడ్డి నాగేష్, వై.నాగరాజు, బి.వి కిశోర్, మధు, పెద్ద రంగడు, పొన్నకంటి గంజేంద్ర మరియు కోట్ల టీమ్ పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

**నందవరం, అక్టోబరు 02, ప్రభాతవార్తః** మండల వ్యాప్తంగా జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పి తిమ్మయ్య, సచివాలయం-1లో మండల వైసీపీ కన్వీనర్ గ్రామ ఉప సర్పంచ్ జె శివారెడ్డి గౌడ్, గ్రామ సర్పంచ్ తోట సావిత్రి కారా ్యలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారు 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతో దేశానికి స్వాతంత్ర్యం సాధించారని ప్రతిఒక్కరు మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్ పరమేష్, పోలీస్ సోమశేఖర్, నాగరాజ్, మల్లిఖార్జున, నందవరం వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, ఎల్లాగౌడ్, చాంద్, మీసాల సంపత్ గౌడ్, వంకాయల పంపన్నగౌడ్, వార్డు మెంబరు రామాంజనేయులు, సుగురప్ప, బంగారి గ్రామ వాలంటీర్లు, గృహసారధులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతమైన మహిళా వైద్యశిబిరం

**-మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యే యం - ఐఎంఏ అధ్యక్షులు**

**నంద్యాల టెక్కె, అక్టోబరు 02, ప్రభాతవార్తః** నేటి సమాజంలో మహిళలు ఆరోగ్యం కోసం ప్రతిఒక ్కరు శ్రమించాల్సి న అవసరం ఉందని వారు ఆరోగ్యంగా ఉంటేనే భావితరాలు కూడ ఆరోగ్య అనుభూతిని పొందుతారని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.జి రవికృష్ణ పేర్కొన్నారు. సోమవారం కొత్తి వెంకటసుబ ్రమ్మ బాలాజీ మర్చంట్ కళ్యాణ మండపంలో ఐఎంఏ మహిళా విభాగం సహకారంతో మహిళలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మహిళలు పిల్లల కోసం పట్టణంలోని మహిళా సె ్పషలిస్టులు వివిధ విభాగాలకు చెందిన వారు వైద్యసేవలు అందించారు. 25 మంది మహిళా వైదు ్యలు వివిధ విభాగాలకు చెందిన స్పెషలిస్టులు 300 మంది మహిళలను, పిల్లలను పరిక్షించారు. అవసరమైన మందులు ఉచితంగా అందించారు. షుగర్, ఈసిజి, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు ఉచితంగా చేశారు. మహిళావిభాగ అధ్యక్ష కార ్యదర్శులు డాక్టర్లు నర్మద, డా.మాధవి, డా.నాగమణి, డా.అరుణకుమారి, డా.వసుధ, డా.లక్ష్మీసౌజన్య, డా. షబ్నం, డా.శైలజ, డా.సరిత, డా.సునీత, డా.లలిత,. డా.కీర్తి, డా.కవిత, డా.క్రాంతి, డా.శ్రావణి, డా.శశికిరణ్, డా.అనుషా, కల్పనతో పాటు కౌన్సి లర్ శాంసుందర్‌లాల్‌తో పాటు మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు. లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో పేద అంధ విద్యార్థికి ఆర్థిక సహకారంః మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని నంద్యాల లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో గాంధీ, శాస్త్రీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వినోద్ అనే విద్యార్థికి లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యుడు కొత్తి చంద్రశేఖర్ చదువు కొనసాగించడానికి ఆర్థికసాయం అందించారు. ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ, లయన్స్‌క్లబ్ నిర్వాహకులు చంద్రమోహన్, కొత్తి చంద్రశేఖర్, సోమేసుల నాగరాజు, మామిళ్ళ నాగరాజు, ఎంపివి రమణయ్య, మేడా చంద్రశేఖర్‌లు పాల్గొని ప్రసంగించారు. చదువు యొక ్క విలువ చాల గొప్పదని చదువుకోవాలనే తపన ఉన్నవారికి ఆర్థికసాయం అందించడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు.

## ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు

**కోడుమూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త ః** జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు కోడుమూరు పట్టణంలో సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ భాగ్యరత్న ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె గాంధీ, భారత రెండవ ప్రధాన మంత్రి లాల్ బహుదూర్ శాస్త్రీ చిత్రపటాలకు పూల మాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి అజయ్ భాస్కర్, సురేష్, పాలక వర్గం సభ్యులు ప్రతాపరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్యలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ... స్థానిక ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గాంధీ విగ్రహం దగ్గర ఆర్యవైశ్యుల సంఘం సభ్యులు గాంధీ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మహాత్మగాంధీజీ అమర్‌రహే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎస్సై ఎ.పి శ్రీనివాసులు, స్థానిక ఆర్యవైశ్యుల సంఘం నాయకులుపట్నంసుధాకర్, నరసింహయ్య, పెద్దలక్ష్మయ్య, చిన్నలక్ష్మయ్య, బాలక్రిష్ణ, కిరణ్, రమేష్, రఘురామయ్య, జనార్ధన్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా సేవ్ జర్నలిజం దినోత్సవ వేడుకలు ః** కోడుమూరు మండల స్థాయి ఎపిడబ్ల్యుజెయు ఆధ్వర్యంలో సోమవారం సేవ్ జర్నలిజం దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గాంధీ విగ్రహం దగ్గర జర్నలిస్టులు గాంధీ విగ్రహంకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు పత్రాకా స్వేచ్ఛపై చట్ట సభల్లో తీసుకురావాలని కోరుతూ గాంధీకి వినతి పత్రంను సమర్పించారు. అనంతరం వారంతా మహాత్మ గాంధీ అమర్ రహ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు శ్రీనివాసులు, సతీష్, నాగరాజు, రాజు, నాగేంద్ర, మహేష్, రాజేష్, బాలక్రిష్ణయ్య, వెంకటేశ్వర్లు, హీరావాలి, ఈశ్వరయ్య, లక్ష్మయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## సత్యమేవ జయతే దీక్షల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**బనగానపల్లెరూరల్, అక్టోబర్2, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కారా ్యలయం నందు సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ నారా భువనేశ్వరి చేపట్టిన సత్యమేవ జయతే దీక్షలకు మద్దతుగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన సతీమణి రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిలతోపాటు టీడీపీ నాయకులు, టీడీపీకి చెందిన మహిళలు ఈ దీక్షల్లో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కక్షపూరితంగానే చంద్రబాబు నాయుడి పై కేసు బనాయించి అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. కేవలం జగన్‌మోహన్‌రెడ్డి గతంలో 16నెలలు జైలులో ఉండడం జరిగిందని తనలాగే చంద్రబాబు నాయుడిని కూడా జైలులో ఉంచాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఇలాంటి దుశ్చర్యాలకు పాల్పడ్డారన్నారు. రాత్రికి రాత్రే చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేస్తుంటే ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నిస్తే నేను ఏ తప్పు చేయలేదని మన కార్యకర్తలను భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా ఉండేలా మీరు చూసుకోవాలని ఆయన తెలియజేశారన్నారు. అదే విధంగా నారా చంద్రబాబు నాయుడు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేయడం జరిగిందని ఇందులో భాగంగానే ఆయన చేసిన అభివృద్ధి భారతదేశమంతటా తెలియడానికి కారణం హైదరాబాద్ నగరంలోని హైటెక్ సిటీ ఒక నిదర ్శనమని ఆయన తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సతీమణి బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేశారని రేపోమాపో నారా లోకేష్‌ను కూడా అరెస్ట్ చేయడానికి ఈ వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఎన్నో రకాలైన వ్యూహాలను రచించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, గోకులదిన్నె మధుసూదన్‌రెడ్డి, కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు మూల రామేశ్వరరెడ్డి, జనసేన భాస్కర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహాత్మగాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన జర్నలిస్టులు

**నందికొట్కూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** జర్నలిస్టుల సమస్యలు పరిష్కారించాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సేవ్ జర్నలిజం డే పురస్కారించుకొని ఎపియుధబ్ల్యుజె నాయకులు స్తానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహాత్మగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు నందికొట్కూరు శాఖ అధ్యక్షులు నాగేష్, గౌరవ అధ్యక్షులు జి.రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి పి.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు గత నాలుగు ఏళ్ళుగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడంలేదని, ప్రభుత్వం తీసుకుంటున్న అడ్డగోలు నిర్ణయాలతో అరకొర అక్రిడేషన్లు వచ్చాయని దాదాపు ఇంకాఆ 12వేల మందికి అక్రిడేషన్లు అందలేదన్నారు. ప్రమాద భీమా పూర్తిగా అటకెక్కిందని, జర్నలిస్టులకు ఇళ్ళ పట్టాలు కోసం ప్రత్యేక పథకం చేస్తామని ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి యూనియన్‌కు ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. కరోనాతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.5లక్షలు ఆర్థిక సహాయంఇస్తామని ఇచ్చిన జీఓను నిలిపివేయడంతో పాటు ప్రత్యామ్నాయంగా మెరుగైన సహాయం చేసాత్తమన్న పెద్దల హామీ అలాగే మూలన పడిందన్నారు. నిత్యం ఎక్కడ చూచిన జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులను నాయకులు పెడుతున్నారని వీటన్నింటిని పౌర సమాజదృష్టికి తీసుకెళ్ళేందుకు సేవ్ జర్నలిజం డే ద్వారా తెలియ జేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వేంకటేష్, పరమేష్, ఉశేనాలం, రహంతుల్లా, ఎలెక్ట్రానిక్ మీడియా చంద్రశేఖర్, సురేష్, వై.ప్రదీప్, విజ్జి, రాజు, భానుప్రకాష్‌రెడ్డి, దాలు శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మగాంధీ 154వ జయంతి

**దేవనకొండ, అక్టోబరు 2, ప్రభాతవార్త**

మహాత్మగాంధీ 154వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన దేవనకొండలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు సోమవారం ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న గాంధీ విగ్రహానికి జడ్‌పిటిసి కిట్టు, నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి కిట్టు మాట్లాడుతూ 200సం॥లు బ్రిటీష్ ముష్కరుల చేతిలో బానిస బతుకులు అనుభవించినటువంటి భారతీయులకు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టడంలో కీలకపాత్ర పోషించినటువంటి మహోన్నతమైన వ్యక్తి జాతిపిత మహాత్మగాంధీ అన్నారు. గాంధీ జీవితం యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దాం..

**- వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

**ఆదోనిలీగల్, అక్టోబర్02, ప్రభాతవార్త ;** జాతిపిత మహాత్మాగాంధీజీ అడుగుజాడల్లో నడుద్దామని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, అధ్యక్షుడు దేవా పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి సోమవారం ప్రదర్శనగా మున్సి పల్ పీస్ పార్కులోని గాంధీజీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈప్రదర్శనలో నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం మహాత్మాగాంధీ ప్రానాలు అర్పించాడని చెప్పారు. భారతీయులంతా ఒకేతాటిపైకి తెచ్చిన ఘనత మహాత్మాగాంధీజీకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతిపిత ఆశయాలను నెరవేరుస్తున్నాడన్నారు. అవినీతిరహిత పాలన చేస్తూ ప్రతి పేదలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్నాడన్నారు. అర్హులైన ప్రతి పేదోడికి కూడు, గూడు, గుడ్డ అందించాలన్న లక్ష్యాన్ని జగనన్న నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నాడన్నారు. గ్రామస్వరాజ్యాన్ని, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా నెరవేర్చడం జరిగిందన్నారు. అభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు అడుగులు వేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ బోయ శాంత, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్‌లు రేణుక, మంజుల, అహ్మద్‌బాషా, జిలేకాబీ, సుగుణమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్, కౌన్సిలర్లు నరసింహులు, చలపతి, రామలింగేశ్వరయాదవ్, చిన్నా, నాయకులు సిద్ధ, మల్లికార్జున, తాయన్న, రామదాసు, శేఖప్ప, భాస్కర్, వన్నూరమ్మ, ఇస్మాయిల్, మాధవరెడ్డి, వీరభద్రారెడ్డి, రైల్వే ఈరన్న, తిక్కన్న, జైపాల్, వెంకటేష్, మల్లి, బాలాజీ, సోమనాథ్, నూర్‌బాషా, జలీల్, రవి, హనుమంతు, నరసింహులు, విశ్వనాథరావు, మహ్మద్‌స్వామి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

**తుగ్గలి, అక్టోబరు 2, ప్రభాతవార్త :** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సీనియర్ జర్నలిస్ట్ నాగేంద్ర, ఇమాములు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జర్నలిస్టుల సంఘాలిచ్చిన పిలుపుమేరకు సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు రాష్ట్రంలో భద్రత కరువైందని, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని, వెజ్ బోర్డును వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్, ఇంటి స్థలాలను మంజూరు చేయాలని, జర్నలిస్టులకు ప్రమాద భీమా కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ రవికి డిమాండ్లతో కూడిన వినతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు విజయ్, శేఖర్, భార్గవ్, హరిచంద్రరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## మానవ విలువలకు ప్రతీక మహాత్మగాంధీ

**ఆదోని, అక్టోబరు 2, ప్రభాతవార్త :** మానవ విలువలకు ప్రతీక మహాత్మగాంధీ అని ఆర్ఎం రాజేశ్వరమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎంజి రెడ్డి అన్నారు. ఆర్ఎం రాజేశ్వరమ్మ మెమోరియల్ ట్రస్టు వారు ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవ వేదిక సహకారంతో పట్టణంలోని బాలికల ఎస్‌సి హాస్టల్ నందు మహాత్మగాంధీ జయంతి సందర్భంగా సోమవారం గాంధీజీ వ్యక్తిత్వంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే గాంధీజీపై క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఆర్ఎంజి రెడ్డి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని అహింస సిద్ధాంతం ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గొప్ప మానవతావాది గాంధీజీ అని అన్నారు. అనంతరం క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు ఆర్ఎం లతారెడ్డి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమాని ్న ఏపి ఆత్మగౌరవ వేదిక అధ్యక్షులు సి భీమారెడ్డి, ఎం కృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, సృజన్, లక్ష్మీకాంత్‌లు విజయవంతం చేశారు. హాస్టల్ వార్డెన్ మాట్లాడుతూ గాంధీజీ గురించి తెలుసుకోవాలసినటువంటి విషయాలు ఎన్నో ఉన్నాయని ఆయన జీవితం ఓ పాఠ్యపుస్తకం అని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార ్యక్రమంలో హాస్టల్ వార్డెన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టార్ సొసైటి అధ్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు

**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 02, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణం నందమూరినగర్‌లోని స్టార్ సొసైటి అధ్వర్యంలో నిర్వహించబడుతున్న నేతాజీ సుభాష్‌చంద్రబోష్ బుడగజంగాల అవశ్యవిద్యాలయం నందు జాతిపిత మహాత్మగాంధీ 154వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ మాజీ సభ్యురాలు వై రాజేశ్వరమ్మ పాల్గొని విద్యార్థుల మధ్యలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర ్బంగా ఆమె మాట్లాడుతూ మహాత్మగాంధీ శాంతి, ఐక్యత, మరియు అహింస విలువలు మనజాతికి మూలధారం వాటిని సంరక్షించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో స్టార్ సొసైటి కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు, హాస్టల్ వార్డన్ నాగలక్ష్మి, సిబ్బంది ఎన్ఐపి రాజు, పి లక్ష్మీదేవి, ఎన్ లక్ష్మీదేవి, వుశేన్‌బీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో తెదేపా శ్రేణులు క్రొవ్వోత్తులతో నిరసన

**వెల్దుర్తి, అక్టోబర్2, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని తెదేపా కార్యాలయంలో సోమవారం రాత్రి జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రొవ్వోత్తులను వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర తెదేపా అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు సూచన మేరకు ఈ నిరసన కార్యక్రమం చేశామన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడుపై బనాయించిన అక్రమ కేసులు, అరెస్టుకు నిరసనగా కార్యాచరణలో భాగంగా ఈ నిరసన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి, గుంటుపల్లి, కలుగోట్ల తదితర గ్రామాల్లో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, తెదేపా నాయకులు లక్ష్మీరెడ్డి, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, రామాంజనేయులు, వీరభద్రుడు, బజారన్న, శశి, చిన్నగోపాల్‌గౌడ్, రామచంద్రనాయుడు, సుధాకర్‌గౌడ్, సూరాంజనేయులు, రాఘవేంద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో 154వ మహాత్మగాంధీ జయంతి

**కర్నూలు అర్బన్, అక్టోబరు 02, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అవరణలోఉన్న జాతిపిత మహాత్మగాంధీ 154వ జయంతిని పురష్కరించుకొని మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి ఆసుప త్రిలోని సిబ్బందికి మిఠాయిలు పంపిణి చేసి అనంతరం చిన్నపిల్లల విభాగంలోని పేషెంట్లకు పంపిణి చేశారు. ఆసుపత్రి అవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో కలిసి స్వచ్ఛందంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో ప్రతి ఒక్కరు పరిసరా పరిశుభ్రతకు కృషిచేయాలని తెలిపారు. పీజి హాస్టల్స్ డాక్టర్స్, మరియు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఆసుపత్రి డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమమాలిని, ఆర్ఎంఓ డా.వెంకటరమణ, వైద్యాధిపకులు డా.విద్యాసాగర్, డా.మహేశ్వర్‌రెడ్డి, డా.వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాలనగంజన్. డా.కిరణ్‌కుమార్, డా.సునీల్ ప్రశాంత్, నర్సింగ్ సూపరింటెండెంట్ వెంకట తులసమ్మ పాల్గొన్నారు.



## నూతన చర్చిని ప్రారంభించిన ప్రదీప్‌రెడ్డి

**కౌతాళం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిప్పలదొడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన క్రీస్తుసంఘం చర్చిని వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రదీప్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి చర్చిని ప్రారంభించారు. అంతకుముందు పాస్టర్లు విజయ్‌కుమార్, రాజారత్నం, క్రైస్తవ సోదరులు ప్రదీప్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి క్రీస్తును స్తుతిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హంపయ్య, ఈడిగ వీరేష్, అయ్యప్ప, ఉలిగయ్య, శంకర్‌రెడ్డి, గుండప్ప, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం

**పత్తికొండ, అక్టోబరు 2, ప్రభాతవార్త :** ఖైదీల సంక్షేమ దినోత్సవ వేడుకలు సోమవారం స్థానిక సబ్‌జైల్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా సబ్‌జైల్ సూపరింటెండెంట్ ఎస్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో సివిల్ జడ్జి దివ్య ముఖ్యఅతిథిగా హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి దివ్య మాట్లాడుతూ అందరు హింస మార్గాన్ని వదిలి అహింస మార్గాన్ని అనుసరించి మంచి ప్రవర్తనతో ఉండాలన్నారు. ఖైదీలు కూడ తమ పరివర్తనలో మార్పు చెంది జైలు నుండి బయటకు వెళ్లాక సమాజానికి ఉపయోగపడాలని ఆమె సూచించారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన జాతిపిత మహాత్మగాంధీ సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. అలాగే గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. గాంధీ జయంతిని ఖైదీల సంక్షేమ దినంగా భావించారని తెలిపారు. ప్రజలందరు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వై మధుబాబు, దామోదరచారి, మహేష్, సూరజ్ నబీ, అశోక్, సబ్‌జైలు సిబ్బంది ఎంసి సుధాకర్‌రావు, సోమశేఖర్, దస్తగిరి, దాదాపీరా, ఖైదీలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని.. శాంతిభద్రతలను కాపాడాలి

**- మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు**



**ఆదోని, అక్టోబరు 2, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, శాంతిభద్రతలను కాపాడాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు అన్నారు. సత్యమేవ జయతే దీక్షలో భాగంగా 20వరోజు సోమవారం తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆద్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద బాబు కోసం మేము సైతం అంటూ మహిళలు తరలివచ్చి దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తెదేపా శ్రేణులు ఎక్కడికక్కడ దీక్షలు చేస్తుండడంతో చంద్రబాబుకు రోజురోజుకు మద్దతు పెరుగుతుందన్నారు. సత్యమేవ జయతే న్యాయం ఆలస్యమైనా అంతిమంగా న్యాయానిదే విజయం అని చెప్పారు. దీక్షలో మహిళలు 1వ వార్డు కౌన్సిలర్ పార్వతి, అంజుసిగాంధీ, డాక్టర్ ఉషారాణి, తేజేశ్వరి, మౌనిక, నాగవేణి, రక్షితరెడ్డి, ఒణుక, ఇందు, సి లావణ్యలు కూర్చున్నారు. అంతకుముందు మహాత్మగాంధీ 154వ జయంతి సందర్బంగా ఎన్‌టిఆర్ విగ్రహం నుండి ర్యాలీగా వెళ్లి మున్సిపల్ పార్కులోని గాంధీ వి గ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మి, మణి, ధనలక్ష్మి, సాధిక బేగం, శాంతి, ఈరమ్మ, కుమారి, యువ నాయకులు మారుతినాయుడు, సిద్దార్థనాయుడు, రంగస్వామి నాయుడు, రామస్వామి, సాకరె మారుతిరావు, బుద్దారెడ్డి, లక్ష్మన్న, శివన్న, వెంకటేష్, లక్ష్మీనారాయణ, జయరాం, మల్లికార్జున, అయ్యన్న, వీరేష్, బసవరాజులు పాల్గొన్నారు.

## న్యాయపోరాటంతో బాబు బయటికి వస్తారు..

**: అక్రమ కేసుల ఎన్ని పెట్టిన న్యాయమే గెలుస్తుంది - బివి**



**ఎమ్మిగనూరు, అక్టోబర్02 ప్రభాతవార్త:**

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు న్యాయపోరాటంతో కండిగన ముత్యంలా బయటికి వస్తారని అక్రమ కేసులు ఎన్ని పెట్టిన న్యాయమే గెలుస్తుందని మాజీ శాసన సభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. ఈసందర్భంగా విలేకర్లతో బివి మాట్లాడుతూ 20వ రోజు నిరసన దీక్షలో భాగంగా సోమవారం శాంతియుత పోరాటానికి ప్రతీక అయిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలామాల వేసి ఘనంగా నివాళిలర్పించి టీడిపి అధ్యక్షుడుపై జరిగిన అక్రమ అరెస్టును నిరస్తూ రాజమడ్రి జైలులో సత్యమేవ జయతే పేరుతో దీక్ష నిర్వహిస్తున్న జాతీయ టీడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి సంఘీభావంగా స్థానిక సోమప్ప సర్కిల్ నందు నిర్వహింస్తున్న రిలే నిరహర దీక్షలో న్యాయవాదులు పాల్గొని సంఘీభావాని తెలపడం జరిగింది, టీడిపి నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో రైలు పట్టాల పై యువకుడి మృతదేహం లభ్యం



**బేతంచెర్ల, అక్టోబర్2, ప్రభాతవార్త:** స్థానిక రైల్వేస్టేషన్ నుండి నంద్యాల వైపు వెళ్లే సిగ్నల్ పాయింట్ సమీపం లో పట్టణానికి చెందిన షేక్ ఇమ్రాన్(23)అనే యువకుడి మృత దేహం సోమవారం అనుమానస్పద స్థితిలో లభ్యమైంది. పట్టణంలోని గొరిపేటకు చెందిన షరీఫ్ కుమారుడైన ఇమ్రాన్ స్థానికంగా ఓ పెట్రోల్‌బంకు నందు పనిచేస్తున్నాడు. అయితే సోమవారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన వారికి మృతదేహం కనిపించడంతో సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు మృతదేహాన్ని చూసి తల పైన, ముఖం పైన ఉన్న గాట్లను చూసి హతమార్చి రైలు కమ్మిల పై మృతదేహాన్ని పారేశారని అనుమానం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న రైల్వే ఎస్ఐ అబ్దుల్ జలీల్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల రైల్వేవైద్యశాలకు తరలించారు. హత్య, ఆత్మహత్య అన్నది వైద్యులు తేల్చాల్సి ఉందనితెలిపారు. ఆయనతోపాటు హెడ్‌కానిస్టేబుల్ ఖలీల్, వెంకటరెడ్డి ఉన్నారు.

## రాజధాని లేని రాష్ట్రంగా మార్చారు..!

**: వేలకోట్లు జగన్‌కు ఎక్కడి నుండి వచ్చాయి**



**ప్యాపిలి అక్టోబరు2ప్రభాతవార్త:** పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో రెండు కోట్ల రూపాయల అప్పులు ఉన్న జగన్మోహన్‌రెడ్డికి వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయని మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాశరెడ్డి ప్రశ్నించారు. మచ్చలేని చంద్రుడిలా ప్రజల మధ్యకు చంద్రబాబు రావాలని కోరుతూ సోమవారం ప్యాపిలిలోని చెన్నకేశవస్వామి ఆలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్ నిర్వహించిన మాన్యసూక్త యాగానికి మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాశరెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి కుమారునిగా జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ద్వజమెత్తారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేయకపోగా సైకో పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అవినీతి కూపంలో కూరుకుని పోయిన జగన్‌రెడ్డి రాజకీయ కక్ష్యతోనే టిడిపికి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను బనాయించి అరెస్టు చేశారని ఆరోపించారు. రానున్న ఎన్నికలలో టిడిపి విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ కారాగార విముక్తి కోసం చేసిన మాన్యసూక్తయాగాన్ని నిర్వహిస్తున్నామని, సకల దేవతల ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు మచ్చలేని చంద్రుడిలా బయటకు వస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సైకోపాలన చేస్తూ ముఖ్యమంత్రి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని, ప్రజల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు. యాగంలో నాగేశ్వరరావుయాదవ్ దంపతులు, కుమారుడు గిరిధర్‌యాదవ్ దంపతులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, దర్మారం గౌతంరెడ్డి, ప్యాపిలి నాయకులు గోల్ల రామ్మోహన్, రామ సుబ్బయ్య, చిన్న సుంకయ్య, అంకిరెడ్డి, ఎర్రగుంటపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌కె. వలి, పుల్లయ్య, కొదండరామయ్య, సందీప్ కుమార్, చల్లా వీరా తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో నడుచుకోవాలి - జేసీ ఎన్.మౌర్య.

**కర్నూలు, అక్టోబరు 02, ప్రభాతవార్త :** ఖైదీలు సత్ప్రవర్తన తో నడుచుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సూచించారు. సోమవారం పంచలింగాల గ్రామ సమీపంలోని జిల్లా కారాగారం నందు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలను వేసి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి. హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు, అడిషనల్ ఎస్పీ టి సర్కార్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఖైదీల సంక్షేమ దినోత్సవంలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజునే ఖైదీల సంక్షేమ దినోత్సవం కూడ జరుపుకుంటున్నామన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అహింస, శాంతి బాటలో నడిచి దేశానికి స్వాతంత్రం తీసుకొని వచ్చారని అన్నారు. ఖైదీలందరూ



సత్ ప్రవర్తన తో నడుచుకోవాలన్నారు జైలు ప్రాంతం ఆహ్లాదకరమైన ప్రదేశంలో ఉందని, ఇటువంటి ప్రదేశాల్లో అధికారులుగా విధులు నిర్వర్తించడానికి రావాలి గాని ఖైదీగా జైలుకు రాకూడదన్నారు. ఖైదీలు ఇక్కడి నుండి విడుదలైన తర్వాత నేర ప్రవర్తనను మనసులో నుండి తీసివేసి బాధ్యత గల పౌరుడిగా ఉండాలని, మరల జైలుకు రాకుండ చూసుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి. హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు మాట్లాడుతూ సమాజంలో తనకోసం తాను జీవించకుండా ప్రజల కోసం జీవించే వారికి మరణమే లేదన్నారు.. వారు ప్రజల్లో శాశ్వతంగా నిలిచిపోతారని అందుకు నిదర్శనం జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. జైల్ సూపరింటెండెంట్ గణేనాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి రోజును ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని కూడ జరుపుకుంటున్నామన్నారు. ఈ కారాగారంను 23 ఎకరాలు విస్తీర్ణంలో నిర్మించారని, ఈ జైల్లో 240 మంది ఖైదీలు ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జైల్లో ఉండే నిరక్షరాస్య ఖైదీలకు విద్యను నేర్పుతున్నామని, జైలు కు వచ్చేటప్పుడు వేలు గుర్తు వేసేవారు తిరిగి వెళ్ళేటప్పటికి సంతకం చేసేలా తయారైన వారు ఉన్నారని అన్నారు. ఖైదీలను ముఖ్యంగా కోరేది ఏమంటే నేర ప్రవృత్తిని మానుకొని మంచి మార్గంలో నడుచుకోవాలని ఖైదీలకు సూపరింటెండెంట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైలర్ ఎరికినాయుడు, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి సేవలు మరువలేనివి..

**- ఘనంగా దేశ నాయకుల జయంతి వేడుకలు**

**ఆదోనిటౌన్, అక్టోబర్02, ప్రభాతవార్త ;** జాతిపిత మహాత్మాగాంధీజీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎన్. ప్రకాష్‌జైన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ, ట్రాక్టర్ 50 శాతం సబ్సిడీ, లైవ్ స్టాక్ మేకలు, గేదెలు పెంపకం, కోళ్ల పెంపకం, సబ్సిడీ కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నారన్నారు. స్వచ్ఛ భారత్ కింద పరిశుభ్రత, మరుగుదొడుల ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామీణా భివృద్ధి ముఖ్య ఉద్దేశంతో ముందుకు సాగుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. స్వాతంత్ర్యం భారతావనిని సహకారం చేసి స్వాతంత్ర్యం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి, స్వాతంత్ర్యం అనగా అందరికీ సమాన బాధ్యతహక్కు, గ్రామ స్వరాజ్యం అనగా అందరికీ పని, విద్య, ఆరోగ్యం, జాతి, కుల, మత, స్త్రీ, పురుష బేధం లేని సమాజ స్థాపనే బాపూజీ ఆశయమని గాంధీజీ



సేవలను స్మరించుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సావిత్రి, మలేకంర శ్రీనివాస్, మహాదేవ, మునిస్వామి, దాసరి యువరాజ్, ఏకబోటో శ్రీకాంత్, శ్రీనివాస ఆచారి, దేవేంద్ర, సాహోల్, మోహన్, సత్తార్, బాలాజీ, ముఖేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డోన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**- ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జాతిపిత జయంతి, అల్పాహారం, అన్నదానం ఏర్పాటు**

**డోన్, అక్టోబర్2, ప్రభాతవార్త**

డోన్ పట్టణంలో సోమవారం ఆర్యవైశ్య సోదరుల ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని పాతబస్టాండ్‌లో ఉన్న గాంధిజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిరుపేదలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత గాంధీ భరతమాత ముద్దుబిడ్డ అన్నారు. అహింస మార్గమున నడిచి జాతి, మత, కుల బేధమును రూపుమాపాడన్నారు. తెల్లదొరలను తరిమికొట్టి దేశస్వాతంత్ర్యంకై పాటు పడ్డాడన్నారు. అలాంటి మహనీయున్ని ప్రతిఒక్కరు గుర్తుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్రికె హరికిషన్, సిఎం శీను, కొత్రికె ఫణిరాజ్, మధు, బాలాజి, రాజా విజయ్‌కుమార్, కార్యనిర్వాహకులు చాట



కొండ ఓంప్రకాష్, పి. రఘురామ్, కొత్ర రజనీకుమార్, నరేంద్ర, జొన్నలగడ్డ సెల్ హరి, వెంకటేశ్వర్లు, కొచ్చెర్ల్య, శీను, శశిధర్, మాధవరావ్, సునీల్‌కుమార్, కమాల్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ నీకు పతనం మొదలయ్యింది

**- తప్పుచేయని చంద్రబాబును ఇబ్బంది పెడుతున్నావు :టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి**



**మంత్రాలయం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి నీకు పతనం మొదలయ్యింది, ఏ తప్పూ చేయని చం ద్రబాబును ఇబ్బంది పెడుతున్నావు అంటూటిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి విమర్శించారు. సోమవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన సత్యమేవ జయతే దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రాజ్యాంగానికి విరుద్దంగా పరిపాలన చేస్తున్నట్లు తెలిపారు. రాజమండ్రి జైలులో చంద్రబాబు, అదే రాజమండ్రిలో భువనేశ్వరి చేస్తున్న దీక్షలకు మద్దతుగా దీక్షలు చేస్తున్నామన్నారు. అంతకుముందు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులతో కలిసి దీక్ష చేపట్టారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. కావునప్రజలందరూ టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడే విధంగా ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తెలుగు యువత నాయకులు దివాకర్‌రెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, అడివప్పగౌడ్, చెన్నబసప్ప, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, బసలదొడ్డి ఈరన్న, మాలపల్లి రాగవేణమ్మ, విజయరామిరెడ్డి, అబ్దుల్, గోపాల్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## శాంతియుత సమాజ స్థాపనకు అహింసే మార్గమే

**నంద్యాల క్రైం, అక్టోబరు 02, ప్రభాతవార్త:**



శాంతియుత సమాజస్థాపనకు అహింసమార్గమే అందరికి అచరణీయం అని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డిఎస్పీ రంగముని, ఎస్‌బి డిఎస్పీ జెవి సంతోష్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అహింస మార్గంలో సత్యగ్రహామే అయుధంగా పోరాడి బ్రిటీష్ పాలకులను తరమికొట్టి అఖండభారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన జాతిపిత మహాత్మగాంధీ అని ఆయన మార్గం అన్నితరాలకు ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో శాంతియుత స్థాపనకు మహాత్ముడు చూపిన అహింసమార్గం, సెక్యులరిజం అన్నవి ప్రతిఒక్కరు అచరించాలి న మార్గాలు అన్నారు. సమాజంలో ఏ మార్పులైతే కోరుకుంటున్నామో అటువంటి మార్పు ముందుగా మనతోనే ప్రారంభం కావాలన్నారు. మహాత్ముని బోధనలు ప్రతిఒక్కరు అచరించాలన్నారు. సమాజంలో శాంతిని ఎల్లప్పుడు కోరుకునే పోలీస్‌శాఖ గాంధీజీ చూపిన శాంతిమార్గంలో పయనించాలని కోరారు. సమాజంలో అందరిని మంచి పౌరులుగా మనం మార్చుకోలేకపోయినా కొద్దిమందినైనా హింస నుండి దూరం చేసే విధంగా పోలీసులు తమవంతు కృషిచేయాలన్నారు. నిజాయితీతో దేశం పట్ల గౌరవం భక్తికలిగి శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలుగకుండా ప్రతిఒక్కరు తమవంతు కృషిచేయాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలవైపు యువత అకర్షితులతై కౌన్సిలింగ్ నిర్వహించి సక్రమైన మార్గంలో నడిచే విధంగా నిర్దేశం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి, అక్టోబర్2, ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల బాధిత కుటుంబసభ్యులకు సిఎం సహాయనిధి కింద మంజూరైన రూ. 8లక్షల రుపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆమె సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తికి చేరుకున్నారు. వెల్దుర్తి పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఎమ్మెల్యే మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్నతో కలిసి బాధిత కుటుంబసభ్యులకు చెక్కులను అందించారు. వెల్దుర్తి పట్టణానికి చెందిన బోయదేవేంద్ర భార్య బోయ రమాదేవి, అనకలి గిద్దయ్య భార్య క్రిష్ణవేణి, సారెడ్డి వెంకటసుబ్బారెడ్డి భార్య భాగ్యలక్ష్మీ, క్రిష్ణగిరి మండలానికి చెందిన సువార్తమ్మలు (ఒక్కో కుటుంబానికి రూ. 2లక్షల )చెక్కులు పొందిన వారిలో ఉన్నారు. వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, పట్టణ వైకాపా కన్వీనర్ వెంకటనాయుడు, జి. యస్. ఆరిఫ్, కోదండరాముడు, పోతుగల్లు వైకాపా నాయకులు వెంకటేష్, మల్లికార్జునరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**మిడుతూరు, అక్టోబర్02, ప్రభాతవార్త ;** మండలంలోని ఉప్పలదడియ గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరు మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నందికొట్కూరు రూరల్ సీఐ విజయభాస్కర్, ఎస్ఐ జగన్‌మోహన్‌లు సిబ్బందితో సమాచారం రావడంతో దాడులు చేసి ఆరు మందిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ. 60,100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీజీ వేడుకలు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్02, ప్రభాతవార్త**



శ్రీశైలదేవస్థానంలో సోమవారంనాడు పరిపాలనా కార్యలయంలో జాతిపిత మహాత్మ గాంధీజి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ కార్యనిర్వహణాదికారి డి. పెద్దిరాజు, పలువురు అధికారులు గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజిలి ఘటించారు. తదుపరి ఈఓ మాట్లడుతూ సత్యం, అహింస, శాంతి అనే ఆయుదాలతోనే జాతిపిత మహాత్మగాంధీ స్వాతంత్రద్యమాన్ని నడిపారన్నారు. అదే విధంగా మన స్వబావం వినమ్రంగా ఉండాలని కూడా గాంధీజీ ప్రభోదించారన్నారు. తన సిద్ధాంతాలతో గాంధీమహాత్ముడు ప్రతి బారతీయుని హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. గాంధీ మార్గం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రామకృష్ణ, పలువురు పర్యవేక్షకులు, ఎలక్ట్రికల్ ఏఈ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుచేశాడు కాబట్టే చంద్రబాబు జైలులో ఉన్నాడు

**- రాబోయే ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రిని చేయండి : ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి**



**వి. తిమ్మాపురం(మంత్రాలయం), అక్టోబర్ 2, ప్రభాతవార్త:**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడి తప్పుచేశాడు కాబట్టే ప్రస్తుతం జైలులో ఉన్నాడని, చంద్రబాబుపై రాష్ట్ర ప్రజలకు ఏమాత్రం సింపతీ లేదని ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వి. తిమ్మాపురం, బూదూరు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, ఆర్‌బికె, హెల్త్ సెంటర్‌లను టిటిడి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డితో కలిసి ప్రారంభించారు. అంతకుముందు ఆయా గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంఎల్ఏకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ బూదూరులో సచివాలయం సుమారు రూ. 40 లక్షలు, వి. తిమ్మాపురంలో రూ. 40 లక్షల సచివాలయం, రూ. 21,80 లక్షలతో ఆర్‌బికె కేంద్రం, రూ. 17.50 లక్షలతో హెల్త్ సెంటర్‌ను నిర్మించినట్లు తెలిపారు. చంద్రబాబు రూ. 370 కోట్ల అవినీతికి పాల్పడినట్లు సిఐడి అధికారులు గ్ను ర్తించారన్నారు. ఎంతటివారైనా చట్టంముందు సమానమే అన్నారు. చట్టం తనపని తాను చేసుకొనిపోతుందన్నారు. చంద్రబాబు తాను అవినీతికి పాల్పడలేదని నిరూపించుకోవాలన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లోనే ప్రజలకు సులభతరంగా తమ పనులను చేసుకుంటున్నారన్నారు. టిడిపి నాయకులు చేసే దీక్షల వలన ఎటువంటి ఉపయోగం లేదని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళులాంటివన్నారు. లోకేష్ పాదయాత్రతో ఒరిగేదేమీ లేదన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నాడన్నారు. కావున రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఎంఎల్ఏగా నన్ను, ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ వీరారెడ్డి, ఎంపిడిఓ మణిమంజరి, తహశిల్దార్ చంద్రశేఖర్, పిఆర్‌డిఈ అశ్వద్థామ, ఏఈ నరసింహులు, కల్లుదేవకుంట సొసైటీ ఛైర్మెన్ రఘునాథ్‌రెడ్డి, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, ఎంఈఓలు మొయినుద్దీన్, రాఘన్న ఏడిఏ మహమ్మద్‌ఖాద్రి, ఏఈఓ నరసింహుడు డాక్టర్ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ యాగంటి ఉమామహేశ్వర్లకు పల్లకిసేవ

**బనగానపల్లె, అక్టోబర్2, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు ఆలయ ఆవరణంలో పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి బి. చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయచైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామిఅమ్మవార్లకు ఉత్సవమూర్తులకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం నందిమండపంలో పల్లకిలో వేంచేపుచేసి శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా ఆలయ ఆవరణంలో పల్లకిసేవను నిర్వహించారు. పల్లకి సేవ అనంతరం అక్కడ ఉన్న భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ, లోకనాథ్‌శర్మ, సత్యనారాయణశర్మ, ప్రవీణ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైల మల్లన్నకు సహస్ర దీపార్చనలు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్02 , ప్రభాతవార్త**



శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో దేవస్థానం అదికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గోనా న్నరు.

## రక్తదానం చేసే యువత ప్రాణాలు నిలబెట్టే హీరోలు..

**- సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్**

**ఆదోని రూరల్, అక్టోబరు 2, ప్రభాతవార్త :**



రక్తదానం చేసే యువకులు ప్రాణాలు నిలబెట్టే సూపర్ హీరోలు అని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అన్నారు. పెద్దహరివాణం బ్లడ్ డోనర్స్ యూత్ ఆద్వర్యంలో మరియు ఆదినారాయణరెడ్డి నిర్వహణలో పెద్దహరివాణం గ్రామంలోని కన్నడ పాఠశాలలో సోమవారం స్వచ్చంధ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం కొరత వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని అటువంటి వారందరికి రక్తదాతలు ఇచ్చే రక్తం సంజీవని అని పేర్కొన్నారు. అత్యవసర స్థితిలో ఉన్న రోగికి రక్తం అవసరం ఉంటుందని, రోడ్డు ప్రమాద ఘటనల్లో గాయపడి సకాలంలో రక్తం అందక చనిపోయిన వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉంటుందని తెలిపారు. ఇటువంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, ఉప తహశీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, ఆర్ఐ జయరాంరెడ్డి, విఆర్ఓలు తిరుమలరెడ్డి, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కర్ణాటక మద్యం కలిగిన మహిళ అరెస్ట్

**ఆదోనిటౌన్, అక్టోబర్02, ప్రభాతవార్త ;** ఆదోని డివిజన్‌లోని కౌతాళం గ్రామంలో పాత బస్టాండు వీధిలో ఉన్న భారతి అనే మహిళ రేకుల షెడ్డు వద్ద ఉంచిన కర్ణాటక మద్యం 10 ఓసీ డీలక్స్ విస్కీ మద్యం బాక్సులను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ విలేకరులకు తెలిపారు. సదరు మహిళను విచారించగా సదరు బాక్సులను తానే ఉప్పరహల్ గ్రామానికి చెందిన బోయ రంగ ద్వారా తెప్పించుకున్నట్లు తెలిపిందన్నారు. ఆమెను అరెస్టు చేసి, ప్రాపర్టీని స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఆదోని సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

